


# ఇది నిజం

RNI Regd.No: APTEL/2012/45871

సాయంకాలం దినపత్రిక

పొట్టిశ్రీరాములు నెల్లూరు సంపుటి : 19 సంచిక: 169 ఎడిటర్: మాదాల వెంకటశేషగిరి శనివారం 28, ఫిబ్రవరి 2026 పేజీలు : 08 వెల: 02




# మనమిత్ర ద్వారా.. 943 రకాల సేవలు





- ఇప్పటికే కోటి 40 లక్షల మంది వినియోగం
- అసెంబ్లీలో వివరించిన మంత్రి లోకేష్
- చేనేత కార్మికులకూ పెన్షన్ ఇస్తున్నామన్న మంత్రి సవిత

ఇది నిజం ప్రతినిధి: ప్రస్తుతం 943 రకాల సేవలను వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అందిస్తున్నామని మంత్రి నారా లోకేష్ తెలిపారు. ఇప్పటి వరకు కోటి 40 లక్షల మంది ప్రజలు ఈ సేవలను పొందారని వివరించారు. వాట్సాప్ గవర్నెన్స్‌కు కృత్రిమ మేధస్సును జోడించి యూజర్ ఫ్రెండ్లీగా మార్చామని చెప్పారు. ఏపీ అసెంబ్లీ ఏపీ శాసనసభలో మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ సేవలపై ఎమ్మెల్యే వాల్మీకి పార్థసారథి అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, ఉన్న సౌకర్యాలను ప్రజల అవసరాలకు అనుగుణంగా వినియోగించుకునేలా చేశామని తెలిపారు. ఈ వ్యవస్థను మరింత ఆధునీకరించాలని ప్రభుత్వం భావిస్తోందని చెప్పారు. వేగంగా స్పందించడం, రసీదులు తక్షణమే అందించడం వంటి అంశాలపై దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. సభ్యులు క్షేత్రస్థాయి పరిస్థితులపై ఫీడ్‌బ్యాక్ ఇవ్వాలన్నారు. మనమిత్ర 2.0ను త్వరలో ప్రారంభించాలని ప్రభుత్వం ఆలోచిస్తోందని సభలో వెల్లడించారు.

అమరావతి, ఇది నిజం ప్రతినిధి:

### చేనేత కార్మికులకూ పెన్షన్ .. సవిత

చేనేత కార్మికుల సంక్షేమంపై అమలాపురం ఎమ్మెల్యే ఆనందరావు ప్రశ్న లేవనెత్తగా.. మంత్రి సవిత సమాధాన మిచ్చారు. వ్యవసాయం తర్వాత అత్యధిక మంది చేనేత రంగంపై ఆధారపడ్డారని తెలిపారు. చేనేత కార్మికులకు సంక్షేమ పథకాలతో పాటు అండగా నిలుస్తున్నామని చెప్పారు. వైసీపీ హయాంలో చేనేత సంక్షేమ పథకాలు రద్దు చేశారని.. థ్రిఫ్ట్ నిధులను నిలిపివేశారని ఆరోపించారు. ప్రస్తుతం 50 ఏళ్లు దాటిన చేనేత కార్మికులందరికీ నెలకు రూ.4 వేల పెన్షన్ అందిస్తున్నామని తెలిపారు. 93 వేల మంది చేనేత కార్మికులు ఈ పెన్షన్ పొందుతున్నారని మంత్రి వివరించారు. ఏప్రిల్ నుంచి పవర్ లూం, హ్యాండ్ లూంలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని మంత్రి తెలిపారు. వడ్డీ భారం తగ్గించేందుకు పావలా వడ్డీకే రుణాలు అందిస్తున్నామన్నారు. ముడి సరుకు సరఫరాపై 15 శాతం రాయితీ ఇస్తున్నామని, ఒక జిల్లా ఒక ఉత్పత్తి కింద చేనేతలకు 10 అవార్డులు వచ్చాయని చెప్పారు. వైసీపీ హయాంలో కేంద్రం నుంచి ఆప్కో పేరిట రూ.120 కోట్లు తెచ్చి దారి మళ్లించారని, దీనివల్ల చేనేత కార్మికులు ఇబ్బంది పడ్డారని మంత్రి సవిత సభలో తెలియజేశారు.

# ఆయేషా మీరా అవశేషాల అప్పగింత..




### తెనాలికి బయలుదేరిన తల్లిదండ్రులు


విజయవాడ, ఫిబ్రవరి 27 ఇది నిజం ప్రతినిధి:: ఆయేషా మీరా అవశేషాలను (అస్థికలు) తల్లిదండ్రులకు సీబీఐ అధికారులు అప్పగించారు. కోర్టు ప్రాంగణం నుంచి ర్యాలీగా బయలుదేరిన ఆయేషా తల్లిదండ్రులు, ప్రజా సంఘాల నేతలను పోలీసులు అడ్డుకున్నారు. ర్యాలీకి అనుమతి లేదని, నేరుగా తెనాలి తీసుకువెళ్లాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. దీంతో ఆయేషా మీరా తల్లిదండ్రులు శంషాద్ బేగం, సయ్యద్ ఇక్బాల్ బాషా ఆమె అవశేషాలతో తెనాలి బయలుదేరారు. కోర్టు ఆదేశాలతో ప్రత్యేక భద్రత నడుమ అంబులెన్స్‌లో ఆయేషా మీరా అవశేషాలను తెనాలికి తరలించారు. తెనాలిలోని స్మశాన వాటికలో వారి మతాచారం ప్రకారం ఆయేషా మీరా అంత్యక్రియలు గౌరవప్రదంగా జరిగేలా చూడాలని అధికారులను కోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే. అంత్యక్రియల ప్రక్రియ మొత్తం సరైన పద్ధతిలో జరుగుతున్నట్లు రికార్డ్ చేయాలని కోర్టు ఆదేశించింది. సంబంధిత ప్రభుత్వ అధికారులు ఆ సమయంలో తప్పనిసరిగా హాజరుకావాలని న్యాయస్థానం ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.

మాకు అన్యాయం చేశారు: ఆయేషా తల్లి

ఈ సందర్భంగా ఆయేషా తల్లి శంషాద్ బేగం మాట్లాడుతూ.. 'నా బిడ్డను అన్యాయంగా చంపేశారు. 18 ఏళ్లుగా పోరాటం చేసినా న్యాయం జరగలేదు. న్యాయం కోసం మేము తిరుగుతుంటే, దోషులు మాత్రం దర్జాగా జల్సాలు చేస్తున్నారు. ఆ దేవుడే దోషులను కఠినంగా శిక్షించాలని వేడుకుంటున్నా'అని అన్నారు. సీబీఐ కూడా ఆయేషా మీరా హత్య కేసులో నిందితుడిని తేల్చలేదని.. తమకు న్యాయం చేయకపోగా అన్యాయం చేశారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఆధారాలు లేవని చెబుతున్నారని, ధనికులకు మాత్రమే న్యాయం జరుగుతోందన్నారు. పేదవారికి, మైనార్టీలకు న్యాయం జరగటం లేదని ఆయేషా తల్లి ఆరోపించారు. ఆధారాలు ఉన్నాయని.. ఎఫ్ఐఆర్‌లో వయస్సు కూడా తప్పుగా నమోదు చేశారన్నారు. నేరం జరిగిన తర్వాత అన్ని తుడిచేశారని

# ఉద్యాన పంటల్లో రాయలసీమను ప్రపంచంలోనే నెంబర్ వన్గా చేస్తాం

### ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



అమరావతి, ఇది నిజం ప్రతినిధి: ఉద్యాన పంటల్లో రాయలసీమను ప్రపంచంలోనే నెంబర్ వన్గా చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. రాయలసీమలో ఉద్యానపంటల దిగుబడుల్ని నాలుగు వందల మిలియన్ మెట్రిక్ టన్నుల నుంచి వెయ్యి మిలి మెట్రిక్ టన్నులకు పెంచుతామన్నారు. వ్యవసాయ రంగ బడ్జెట్పై శాసనసభలో చంద్రబాబు మాట్లాడారు. ఐదేళ్ల వైకాపా పాలనలో వ్యవసాయ రంగం తీవ్రంగా నష్టపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పంచసూత్రాల ద్వారా వ్యవసాయ అభివా చర్యలు చేపట్టామని చెప్పారు. వ్యవసాయ యాంత్రీకరణకు పెద్దపీట వేస్తున్నామ. కృత్రిమమేధ వంటి ఆధునిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నామని తెలిపారు. రైతు ఆత్మహత్యలు జరగకుండా... చర్యలు చేపట్టామని ప్రకటించారు. "ప్రకృతి సేద్యం వైపు 40 లక్షల మందిని మళ్లించాలనేది మా లక్ష్యం. ప్రస్తుతం ఉద్యాన పంటల కేంద్రంగా రాయలసీమ ఉంది. రాయలసీమలోని 20 లక్షల హె ఉద్యానపంటల్ని 40 లక్షల హెక్టార్లకు పెంచుతాం. దిగుబడులను వెయ్యి మిలియ టన్నులకు పెంచుతాం. రూ.30వేల కోట్లతో ప్రత్యేక ప్రాజెక్టు ప్రారంభిస్తాం. మౌలి= వసతులకు రూ.70వేల కోట్లు ఖర్చు చేస్తాం. రూ. లక్ష కోట్లతో హార్టికల్చర్ హబ్ – అభివృద్ధి చేస్తాం. భూగర్భ జలాలు పెంచి నీటి నిర్వహణ సమర్థంగా చేపట్టాలి. రైతులు కూడా ప్రభుత్వ విధానాలు అర్థం చేసుకోవాలి. అందరికీ ఇళ్లు ఇవ్వాలనే ప్రభుత్వ ఆలోచన. ఈ ఏడాది ఉగాదికి ముందే 3 లక్షల ఇళ్లలో గృహప్రవేశాలు చేయిస్తాం. ఈ ఏడాది చివరినాటికి 10.6 లక్షల ఇళ్లలో గృహప్రవేశాలు చేయిస్తా వైకాపా హయాంలో జరిగిన అవినీతిపై విచారణ జరుగుతోంది. హౌసింగ్లో అవినీతికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు.

# జగన్ హయాంలో పరిశ్రమలు ఏపీ నుంచి వెళ్లిపోయాయి..: మంత్రి టీజీ భరత్



అమరావతి, ఫిబ్రవరి 27 ఇది నిజం ప్రతినిధి: జగన్ హయాంలో 913 కంపెనీలు ఏపీ నుంచి వెళ్లిపోయాయని ఏపీ మంత్రి టీజీ భరత్ తెలిపారు. జగన్ హయాంలో పారిశ్రామిక ప్రగతి ఎలా ఉందో ఆర్బీఐ నివేదిక ద్వారా అర్థమవుతోందని పేర్కొన్నారు. 2019 నుంచి 2020 సంవత్సరంలో ఏపీలో 16,924 పరిశ్రమలు ఉంటే, 2023 నుంచి 2024కు వచ్చే సరికి 16,011 పరిశ్రమలు ఉన్నాయని ప్రస్తావించారు. శుక్రవారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మంత్రి టీజీ భరత్ మాట్లాడారు.

పారిశ్రామికవేత్తలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు..


గుజరాత్, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాల్లో ప్రతి ఏడాది కూడా పరిశ్రమలు పెరిగాయని మంత్రి టీజీ భరత్ వివరించారు. జగన్ హయాంలో ఏపీలో పారిశ్రామికవేత్తలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని చెప్పుకొచ్చారు. వైసీపీ హయాంలో పారిశ్రామికదారులు ఏపీ నుంచి వెళ్లిపోతే.. జగన్ అండ్ కో మాత్రం ఎన్నో పరిశ్రమలు రాష్ట్రానికి తీసుకొచ్చామని గొప్పలు చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. తమ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఏపీ పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందుతోందని వ్యాఖ్యానించారు.

20 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం..

20 లక్షల కోట్ల పెట్టుబడులకు క్యాబినెట్ భేటీ ద్వారా తాము ఆమోదించామని మంత్రి టీజీ భరత్ ప్రస్తావించారు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే తమ లక్ష్యంగా పనిచేస్తున్నామని వివరించారు. చంద్రబాబు బ్రాండ్ చూసి ఏపీకి పెట్టుబడులు క్యూ కడుతున్నాయని ఉద్ఘాటించారు. తొమ్మిది నెలల్లో దేశంలో వచ్చిన పెట్టుబడుల్లో.. 25 శాతం ఏపీకి పెట్టుబడులు వచ్చాయని వెల్లడించారు.

# మండలి ఛైర్మన్‌ను కలిసిన మంత్రులు..

అమరావతి, ఫిబ్రవరి 27 ఇది నిజం ప్రతినిధి: తిరుమల శ్రీవారి



లడ్డూ ప్రసాదం వివాదంపై ఏపీ శాసనమండలిలో తీవ్ర గందరగోళం నెలకొన్న విషయం తెలిసిందే. ఈ అంశంపై ఈరోజే ప్రకటన ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. రూల్ 306 నిబంధన కింద తిరుమల లడ్డూ ప్రసాదంపై ప్రభుత్వం ప్రకటన చేస్తుందని మంత్రి రామనారాయణ రెడ్డి నోటీసు ఇచ్చారు. ఈ అంశానికి సంబంధించి మండలి ఛైర్మన్ మోషేన్ రాజును మంత్రులు అచ్చెన్నాయుడు, మనోహర్, సత్య ప్రసాద్ కలిశారు. తిరుమల లడ్డూ ప్రసాదం విషయంలో ప్రభుత్వం స్టేట్‌మెంట్ ఇవ్వడానికి సిద్ధంగా ఉందని మంత్రులు రాతపూర్వక లేఖ ఇచ్చారు. ప్రభుత్వంపై ఛైర్మన్ చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని మంత్రులు కోరారు.

పయ్యావుల దృష్టికి ఛైర్మన్ వ్యాఖ్యలు..

తిరుమల లడ్డూ ప్రసాదంపై గురువారం సభలో లఘు చర్చ సందర్భంగా తప్పుడు పత్రం చూపించి తప్పుదారి పట్టించే ప్రయత్నం చేశారంటూ ఈరోజు మండలిలో ఛైర్మన్ కొయ్యే మోషన్ రాజు ప్రకటించిన విషయం తెలిసిందే.

ఇదినిజం
RNI Regd.No: APTEL/2012/45871
సాయంకాలం దినపత్రిక

# సంపాదకీయం

**శనివారం 28, ఫిబ్రవరి 2026**

## రూపు మారుతున్న గ్రామీణ భారతం

కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఇటీవల మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని రద్దు చేసి, దాని స్థానంలో వీబీ జీ రామ్ జీని తెచ్చింది. దీనిపై పెద్దఎత్తున అనుకూల, వ్యతిరేక చర్చలు సాగుతున్నాయి. భారతదేశ గ్రామీణ సంక్షోభం అనేది వివాదం లేని అంశం. ఇది-- వ్యవసాయం, ఉపాధి, అప్పులు, వలసలు, విద్య, ఆరోగ్యం, సామాజిక అసమానతలు వంటి అనేక అంశాల కలయికతో ఏర్పడిన బహుముఖ సమస్య. భారత గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయమే వెన్నెముక. ఇక్కడ చిన్న, సన్నకారు రైతులు అంటే-- రెండు హెక్టార్లలోపు భూమి ఉన్నవారే అధికం. వ్యవసాయంలో పెట్టుబడి ఖర్చులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. కానీ, పండించిన పంటలకు కనీస మద్దతు ధర మాత్రం లభించడం లేదు. దీనికి తోడు మార్కెట్‌లో ధరల అస్థిరత, వర్షాధార వ్యవసాయం, వాతావరణ మార్పుల ప్రభావం వంటి కారణాలు రైతుల అప్పులు పెరగడానికి, ఆత్మహత్యలకు దారి తీస్తున్నాయి. 1991 తరువాత మన దేశంలో అమలవుతున్న నయా ఉదారవాద ఆర్థిక విధానాల నేపథ్యంలో, 2014 తరువాత వ్యవసాయ రంగంపై ప్రభుత్వ పెట్టుబడులు భారీగా తగ్గాయి. ప్రభుత్వ రుణపరపతి తగ్గుతూ వచ్చింది. ప్రైవేట్ వడ్డీ, మార్కెట్ ఆధారిత విధానాలు పెరిగాయి. రైతులు గ్లోబల్ ధరల ప్రభావానికి గురవుతున్నారు. వీటితో రైతుల అప్పులు, యువత వలస, సామాజిక అసమానతలు వంటివి చోటుచేసుకుంటున్నాయి. ఈ కాలంలోనే భూసంబంధాలలో అనేక మార్పులు జరిగాయి. కొద్దిమంది వద్ద భూమి కేంద్రీకృతమవడం, ఎక్కువ మందికి భూమి లేకపోవడం అతిపెద్ద మార్పు. 2018--19 నేషనల్ శాంపిల్ సర్వే ఆఫీస్ నివేదిక ప్రకారం, గ్రామీణ ప్రాంతంలో 20శాతం ధనికుల వద్ద 76శాతానికి పైగా భూమి ఉంది. 41శాతం కుటుంబాలకు ఎటువంటి భూమీ లేదు. సెంటు భూమి కూడా లేని కుటుంబాలు దేశంలోనే అత్యధికంగా ఆంధ్రప్రదేశ్‌లో 54.4 శాతం, తెలంగాణలో 42.5శాతం ఉన్నాయి. ఇదే నివేదిక ప్రకారం సామాజిక అసమానతలు కూడా బాగా పెరుగుతున్నాయి. 57.3శాతం మంది దళితులు, 32.8శాతం ఆదివాసీలు, 53.1శాతం ముస్లింలు భూమిలేని పేదలుగా ఉన్నారు. 'ఫౌండేషన్ ఫర్ అగ్రేరియన్ స్టడీస్' అనే సంస్థ సర్వే ప్రకారం, గ్రామీణ ప్రాంతంలో కేవలం 5శాతం సంపన్నులు 60శాతం సంపదను కలిగి ఉన్నారు. సీలింగ్ భూములలో కూడా నేటికీ 18 లక్షల ఎకరాల భూమి వీరి నుంచి సేకరించలేదు. అలాగే 60 లక్షల ఎకరాల బంజరు భూమి అందుబాటులో ఉన్నా, అర్హులకు పంచలేదు. 5 లక్షల ఎకరాల భూదాన భూముల పంపకం ప్రశ్నార్థకంగా మిగిలింది. అందులో 1.4 లక్షల ఎకరాలు ఉభయ తెలుగు రాష్ట్రాలలో ఉన్నాయి. అటవీ హక్కుల చట్టం--2006కు అనుగుణంగా జూన్ 2025 నాటికి 51.2 లక్షల అర్జీలు రాగా, 25.1 లక్షలు అంటే సగం పరిష్కారం కాలేదు. వీటికి తోడు వివిధ ప్రాజెక్టుల పేరున పెద్దఎత్తున జరుగుతున్న భూసేకరణ, ల్యాండ్ పూలింగ్ ద్వారా అనేక మంది చిన్న, సన్నకారు రైతులు ఉన్న కొద్దిపాటి భూమినీ కోల్పోతున్నారు. క్రమంగా వ్యవసాయేతర కూలీలుగా మారిన వీరికి ఇస్తున్న వేతనాలు కూడా చాలా తక్కువ. 'లేబర్ బ్యూరో' జూన్ 2025 నివేదిక ప్రకారం, పురుషులకు రోజు కూలి రూ.418, మహిళలకు రూ.334 మాత్రమే ఉంది. అంటే, గ్రామీణ పేదరికం మరింతగా పెరుగుతోంది. ఒకప్పుడు ప్రభుత్వ నియంత్రణలో ఉండే వ్యవసాయం ఇప్పుడు మార్కెట్ ఆధారితం అయింది. విత్తనాలు, ఎరువులు, యంత్రాలు వంటివి కార్పొరేట్ సంస్థల నియంత్రణలోకి వెళ్లాయి. రైతు ఉత్పత్తిదారుడు అయినా, లాభం ఎక్కువగా మధ్యవర్తులు, కంపెనీలకే వెళ్తోంది. చిన్న ఉత్పత్తిదారులు అప్పుల వల్ల భూమి కోల్పోతూ కూలీలవుతున్నారు. ఫలితంగా గ్రామీణ ప్రాంతంలో చిన్న రైతుల శ్రామిక వర్గీకరణ ఏర్పడింది. రైతు శ్రమ ద్వారా సృష్టించిన విలువలో సింహభాగాన్ని మార్కెట్, వడ్డీ వ్యాపారస్థులు, వాణిజ్య కంపెనీలు తీసుకుంటాయి. ఇది ప్రత్యక్షంగా కాకపోయినా, పరోక్ష దోపిడీ రూపం. అందువల్ల గ్రామీణ సంక్షోభం అనేది 'నయా ఉదారవాద అభివృద్ధి విధానం' సృష్టించిన అంతర్గత వైరుధ్యం. గ్రామీణ ప్రాంతంలోని ఈ విధానాల వల్ల 1997--2022 మధ్య అధికారిక లెక్కల ప్రకారమే మూడు లక్షలకు పైగా రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఉదారవాద విధానాల కాలంలో కార్పొరేట్ సంస్థలు వ్యవసాయ పరిశోధనలు, విత్తనాల తయారీ, ఎరువుల అమ్మకం, ఫ్యూచర్ ట్రేడింగ్ వంటి వ్యవసాయ రంగాలలో ప్రవేశించడం, ప్రభుత్వం క్రమేణా వాటన్నింటి నుంచీ వైదొలగడంతో కార్పొరేట్ వ్యవసాయ ప్రోత్సాహం, కాంట్రాక్ట్ ఫార్మింగ్ వంటివి రైతును మార్కెట్ ఆధీనంలోకి మరింతగా నెట్టాయి. 2014 తరువాత ప్రభుత్వ రంగంలో ఎరువుల తయారీ తగ్గి, దిగుమతులపై ఆధారపడడంతో ఈ సంక్షోభం మరింత పెరిగింది. 2014లో అధికారంలోకి వచ్చిన మోదీ ప్రభుత్వం రైతుల కష్టాలను మరింత పెంచింది. 2013 భూసేకరణ చట్టాన్ని సవరించడానికి శత విధాలా ప్రయత్నించి, అది సాధ్యం కాకపోవడంతో, అనేక విధాలుగా తూట్లు పొడుస్తోంది. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల కనుగుణంగా కనీస మద్దతు ధరను ఇవ్వడానికి నిరాకరిస్తూ, మరో పక్క కార్పొరేట్ సంస్థలను ప్రోత్సహించేలా మూడు నల్ల చట్టాలను చేసింది. రైతుల సుదీర్ఘ పోరాటంతో వాటిని వెనక్కు తీసుకుంటున్నట్లు ప్రకటించినా, ఆచరణలో అవే విధానాలను కొనసాగిస్తోంది. ఈ పోరాటం బలంగా సాగిన దేశ ఉత్తర, పశ్చిమ ప్రాంతాలలో 2024 పార్లమెంటు ఎన్నికలలో మోదీ ప్రభుత్వం భారీ మూల్యమే చెల్లించుకోవలసి వచ్చింది. శ్రామికులకు ఏ హక్కులూ లేకుండా చేసి, కార్పొరేట్ సంస్థలకు బానిసలుగా మార్చడమే నయా ఉదారవాద ఆర్థిక విధానాల సారం.

# శనగ రైతుల సంక్షోభం



తెలుగు రాష్ట్రాల్లో, ముఖ్యంగా ఉమ్మడి గుంటూరు, ప్రకాశం, కర్నూలు, అనంతపురం జిల్లాలలో శనగ ఒక వాణిజ్య పంటగా మారింది. నల్ల బర్లీ పొగాకు, పత్తి, మిర్చి, మొక్కజొన్న వంటి పంటలకు ప్రత్యామ్నాయంగా రైతులు శనగ వైపు మొగ్గు చూపారు. సాగు చేసిన రైతులకు గిట్టుబాటు ధర కల్పించకపోవడం వలన పీకల లోతు కష్టాల్లో మునిగిపోయారు. ఏ పంట వేయాలో తెలియక, ప్రత్యామ్నాయ పంటలు లేక రైతులు అయోమయంలో వున్నారు. నల్ల బర్లీ పొగాకు నిషేధం నేపథ్యంలో అత్యధికంగా రైతులు శనగ పంటను సాగు చేశారు.

**ధరల పతనం -- దిగుమతి సుంకాల దెబ్బ**

క్వింటాలు శనగలకు 5,875 రూపాయల కనీస మద్దతు ధరకు మార్క్ ఫెడ్ ద్వారా రైతు సేవా కేంద్రాలలో కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. శనగలను కొంటామన్న నిర్ణయం సంతోషాన్ని కలిగించింది. కానీ ఎన్ని శనగలు కొంటారు? కోల్డ్ స్టోరేజ్‌లో వున్న శనగల మాటేమిటి? మొత్తంగా కొంటారా? లేక దళారుల దయాదాక్షిణ్యాలకు వదిలేస్తారా? విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేస్తున్న రైతులకు నగదు ప్రోత్సాహకాల సంగతేమిటి? విదేశీ శనగల దిగుమతులను ఆపేసి వ్యవసాయాన్ని, రైతు రక్షణకు తీసుకునే చర్యలు చాలా అవసరం. వ్యవసాయ రక్షణకు తీసుకునే చర్యలపై దీర్ఘకాలిక ప్రణాళిక కావాలి.

**పోషకాహార లోపం-పంపిణీ వైఫల్యం**

పప్పుధాన్యాలలో శనగ అతి ముఖ్యమైన పంట. ఒకప్పుడు లాభాలను కురిపించిన శనగలు ఇప్పుడు ధర లేక రైతులను దివాళా తీయిస్తున్నాయి. రైతులను కష్టాలపాలు చేస్తున్నాయి. ఆహారంలో పప్పుధాన్యాల అవసరం ఎక్కువగానే ఉన్నది. శరీర నిర్మాణంలో ప్రొటీన్ అవసరం గురించి డాక్టర్లు నొక్కి చెప్తున్నారు. రైతులు కష్టపడి కావాల్సినంత పండిస్తున్నారు. పప్పుధాన్యాల పంపిణీ సరిగ్గా లేక అందరికీ అందనందున "ప్రొటీన్ క్యాలరీ మాల్‌న్యూట్రిషన్" దాపురిస్తున్నది. ఒకపక్క గోడౌన్లలో శనగలు పుచ్చిపోతుంటే మరోపక్క పేద వారికి పప్పుధాన్యాలు అందటంలేదు. రేషన్ షాపుల ద్వారా శనగలను పంపిణీ చేస్తే ఇటు రైతులకు అటు పేద ప్రజలకు మేలు జరుగుతుంది. దేశీయ ఉత్పత్తి సరిపోయినంత ఉంది. కానీ విదేశీ ప్రభుత్వాలను తృప్తిపరచటానికి విదేశీ శనగలను దిగుమతి చేస్తున్నారు. ఇక్కడ పండే పంటలు అమ్ముడు పోవటంలేదు. రేటు రావటం లేదు. రైతులు అప్పులపాలవుతున్నారు.

**పెరుగుతున్న ఖర్చులు -- తగ్గుతున్న ధరలు**

ఆంధ్రప్రదేశ్‌తో పాటుగా, మహారాష్ట్ర, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలలో విస్తారంగా శనగ పంటను సాగు చేస్తున్నారు. మిగతా పంటలతో పోలిస్తే శనగ సాగు కాస్త సులభంగానే జరుగుతుంది. శనగలకు ఉత్తరాదిన డిమాండ్ చాలా ఎక్కువగా ఉంటుంది. మన రాష్ట్రంలో 2.8 లక్షల హెక్టార్లలో శనగ పంట సాగవుతున్నది. దాదాపు 4 లక్షల టన్నుల శనగల ఉత్పత్తి జరుగుతుంది. దేశం మొత్తం మీద 115 నుండి 120 లక్షల టన్నుల వరకు ఉత్పత్తి అవుతున్నదని అంచనా. మన దేశ ప్రజల అవసరాలకు 120 లక్షల టన్నుల శనగలు సరిపోతాయంటున్నారు. అయితే అవసరానికి మించి నిల్వలు ఉన్నాయి. అమ్ముడుపోక కోల్డ్ స్టోరేజీలలో శనగలు ఎన్ని ఉన్నాయో లెక్కే లేదు. కోల్డ్ స్టోరేజీలలో వున్న శనగల లెక్క ప్రభుత్వం బయటకు తీయాలి. వాటిని గిట్టుబాటు ధరకు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. భూసారం క్షీణించడం వలన, వాతావరణంలో మార్పుల వలన, దిగుబడులు తగ్గిపోతున్నాయి. విత్తనాలు, ఎరువులతో సహా వ్యవసాయ ఖర్చులన్నీ పెరిగిపోతున్నాయి. రైతులు దివాళా తీస్తున్నారు. ప్రభుత్వాలు మరోవక్క దిగుమతి సుంకాన్ని తగ్గించి, విదేశీ దిగుమతులను పోత్సహిస్తున్నాయి. విదేశాల నుండి అధికంగా దిగుమతులు చేయటంతో ఇక్కడి శనగ రైతుల కష్టాలు పెరుగుతున్నాయి. ఎకరానికి దిగుబడి 10 క్వింటాళ్ళ నుండి ఆరేడు క్వింటాళ్ళకు పడిపోయింది. గత సంవత్సరం ఎర్ర శనగలు క్వింటాలు రేటు రూ.7,200 ఉంటే ఇప్పుడు దళారులు రూ.5000 కన్నా తక్కువకు అడుగుతున్నారు. తెల్ల శనగలు పోయిన సంవత్సరం రూ.10,200 వుంటే ఇప్పుడు రూ.5,600కు అడుగుతున్నారు. బోల్టు శనగలు గత ఏడాది రూ.15,000 ఉంటే ఇప్పుడు అడిగేవారే లేరు.

**సుంకాల రద్దు- రైతుకు ఉరి**

2017-18 సంవత్సరాలలో శనగ దిగుమతులపై 40 శాతం ఉన్న దిగుమతి సుంకం 10 శాతానికి తగ్గిస్తూ వచ్చారు. దేశీయ శనగల ఉత్పత్తి తగ్గిపోవడం వలన, 2024 మే నుంచి 2025 మార్చి వరకు పూర్తిగా దిగుమతి సుంకాలను రద్దు చేశారు. ఉత్పత్తి పుంజుకున్న తర్వాత 2025 ఏప్రిల్ నుండి 10 శాతం సుంకాలను మరల అమలులోకి తెచ్చారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో, రికార్డు స్థాయిలో 15 లక్షల టన్నుల శనగలను దిగుమతి చేసుకున్నారు. విదేశాలలో రైతులకు సబ్సిడీలు, ప్రోత్సాహకాలు కూడా ఎక్కువగా వుండటం వలన ఉత్పత్తి ధర తక్కువగా ఉంటుంది. మన రైతులకు సబ్సిడీలు, ప్రోత్సాహకాలు లేవు. పండించిన పంటకు గిట్టుబాటు ధర లేదు. అప్పులు పెరిగిపోతున్నాయి. వ్యవసాయ ఖర్చులు పెరిగిపోవడం వల్ల మన రైతులకు అప్పులు, వడ్డీలు పెరిగిపోతున్నాయి. ఏళ్ల తరబడి కోల్డ్ స్టోరేజ్‌లో నిల్వలు వుంచటం వలన క్వింటాలుకు రూ.150 కడుతూ ఉండాలి. బయట గోడౌన్లలో పెడదామంటే శనగలు పుచ్చిపోతున్నాయి. శీతల గిడ్డంగులలో ఖాళీ లేదు. ఒకపక్క పేరుకుపోతున్న శనగలు. మరో వక్క అప్పులు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు దివాలా తీస్తున్న తరుణంలో ఏ పంట వేయాలో తెలియని పరిస్థితులలో, కొద్దిగా డబ్బులు వస్తాయనే ఆశతో నల్ల బర్లీ పొగాకును సాగు చేశారు. నల్ల బర్లీ పొగాకు 15-18 వేల రూపాయల వరకు ధర వచ్చింది. పొగాకు కంపెనీలు, ప్రభుత్వం కలిసి క్వింటాల్ నల్ల బర్లీ పొగాకు రేట్లను రూ.12000-9000-6000గా తగ్గించి నిర్ణయించి రైతులకు అన్యాయం చేశాయి. ఈ సంవత్సరం అసలు నల్ల బర్లీ పొగాకు సాగు చేయడాన్ని నిషేధించారు. పత్తికి ధర లేదు. విదేశాల నుండి ఎటువంటి అడ్డంకులు లేకుండా పత్తిని దిగుమతి చేస్తున్నారు. ప్రత్యామ్నాయ పంట ఏమిటో ప్రభుత్వం చెప్పదు. ధైర్యం చేసి పంట పండించే సమయానికి అమెరికా నుంచి దిగుమతులు వెల్లువలా వచ్చి పడతాయి. రెండు సంవత్సరాల నుండి ఏ పంటకూ సరైన ధర లేదు. కోల్డ్ స్టోరేజ్‌లో దాచిపెట్టటానికి ఖాళీలు లేవు. దిగుబడి కూడా తగ్గిపోయింది. 2024-25 సంవత్సరంలో 15 లక్షల టన్నుల శనగలను దిగుమతి చేసుకున్నారు. ఒక్క ప్రకాశం జిల్లాలోనే 15 లక్షల క్వింటాళ్ల శనగలు కోల్డ్ స్టోరేజ్‌లో స్టాక్ నిండుగా ఉన్నా విదేశీ శనగలను దిగుమతి చేశారు. ఒకప్పుడు లాభాలను కురిపించిన శనగ సాగు ఇప్పుడు కళ్ళ నీళ్లు తెప్పిస్తున్నది. బయట తెచ్చిన అప్పుల వడ్డీ పెరిగిపోతున్నది. వ్యవసాయ ఖర్చులకి, ఇంటి ఖర్చులకి చేతిలో డబ్బులు లేవు. బ్యాంకర్లు, అప్పులవాళ్ళు అప్పులు ఇవ్వడం మానేశారు. ప్రభుత్వం సహాయం చేస్తే బయటపడవచ్చు.

**ఇప్పుడు ఏం చేయాలంటే...**

-- రైతుల దగ్గర ఉన్నటువంటి సరుకు మొత్తం కొనుగోలు చేయాలి. రైతులు అమ్మకానికి తెచ్చిన శనగలకు ఆంక్షలు పెట్టకుండా కొనాలి. నిబంధనలను సడలించాలి.

-- కనీస మద్దతు ధర అంటే స్వామినాథన్ కమిషన్ సిఫారసు చేసినట్లుగా ఖర్చులకు 50 శాతం కలిపి చెల్లించాలి.

-- ఇదివరకు లాగా విదేశీ దిగుమతులపైన 40 శాతం దిగుమతి సుంకాన్ని విధించాలి. అలా చేస్తేనే దేశంలో ఉత్పత్తి అయిన శనగకు డిమాండ్ ఉంటుంది.

# ఈ దేశ ఔన్నత్యాన్ని ఇనుమడింపజేసిన త్యాగధనులు

మన ముందు తరాల వారిని, వారి జీవన శైలిని గమనిస్తే, మనకు చాలా విషయాలు అర్థమవుతాయి. ఈ ఇరవై ఒకటవ శతాబ్దంలోకి మన ప్రయాణం ఎలా సాగుతూ వచ్చిందో తెలుస్తుంది! మన ముందు తరాలలో కొంతమంది, ఏ వృత్తిలో రాణించినా, వ్యక్తులుగా అద్వితీయంగా నిలబడ్డారు. శాస్త్ర వైజ్ఞానిక రంగంలోని కొంతమంది భారతీయుల జీవితాల్ని క్షుణ్ణంగా అధ్యయనం చేస్తే-వారు గొప్ప వ్యక్తులుగా, కళాకారులుగా, వైజ్ఞానికులుగా ఎలా నిలబడ్డారన్నది తెలిసిపోతుంది. వ్యక్తిత్వ వికాస దిశలో వారి పరిణతి అవగతం అవుతుంది. ఎక్కడా ఏ అవకాశమూ లేని రోజుల్లో-బీదరికంలో కొట్టుమిట్టాడుతూ కూడా ఏ చిన్న అవసరానికైనా వారు ఎంతగానో సంఘర్షించాల్సి వచ్చింది. వారి వైజ్ఞానిక పరిశోధనల గురించి తెలుసుకుంటూనే, వాళ్ళు వ్యక్తులుగా ఎలా మహోన్నతులయ్యారు? అనేది మనం గ్రహించాలి. మనం మన ముందు తరం వారికి తెలియజేస్తూ ఉండాలి! సాధారణ శకానికి పూర్వ ఆరవ శతాబ్దం (బిసిఇ)లో సుశ్రుతుడు ముందు చూపుతో శస్త్రచికిత్స పరికరాలు తయారు చేయకపోతే, ఆ తరువాత, ఆరు వందల ఏళ్ళకు చరకుడు ఆయుర్వేద గ్రంథాన్ని పరిష్కరించకపోతే, గణిత శాస్త్రంలో వర్గం, వర్గమూలం, ఘనం, ఘన మూలం, త్రిభుజ వైశాల్యం మొదలైనవన్నీ ఆర్యభట్ట ప్రస్తావించకపోతే -మనం ఈ రోజు ఇలా ఉండేవాళ్ళం కాదు. కంప్యూటర్లు, కాలిక్యులేటర్లు లేని కాలంలో, ఆర్యభట్ట అంతటి విజ్ఞాన శాస్త్రాన్ని ఎలా గ్రంథస్థం చేయగలిగాడన్నది ఎంతో విస్మయం కలిగించే విషయం. రాహుకేతువులు సూర్యచంద్రులను మింగివేయడం వల్ల గ్రహణాలు సంభవిస్తున్నాయని అందరికందరూ భావిస్తున్న రోజుల్లో-సూర్యగ్రహణం చంద్రుడి వలన, చంద్రగ్రహణం భూమి నీడ వలన సంభవిస్తున్నాయని ఆర్యభట్ట చెప్పాడు. పదిహేను వందల ఏళ్ళకు పూర్వవే ఆయన ఈ జ్ఞానాన్ని అందించినా, ప్రజలు నేటికీ గ్రహణాలకు భయపడుతున్నారు- అజ్ఞానులైన జ్యోతిష పండితుల-స్వార్థపరులైన మనువాదుల-బ్రాహ్మనిజపు వికృత క్రీడల్లో-ఇది ఒకటి అయ్యింది! పదవుల కోసం పాకులాడే యూనివర్సిటీ ప్రొఫెసర్లు, శాస్త్రవేత్తలు, రాజకీయ నాయకులు ప్రఫుల్ల చంద్ర రే (1861-1944) జీవితం నుంచి ఎంతో నేర్చుకోవాల్సి ఉంది. మహాత్మా గాంధీ అంతటివాడు అతణ్ణి వెతుక్కుని వెళ్ళి నమస్కరించాడు. అతనికి వచ్చే ఎనిమిది వందల జీతంలో కేవలం నలభై రూపాయలు స్వంత ఖర్చులకు ఉంచుకుని, మిగిలినదంతా ప్రజల కోసం ఖర్చు చేసినవాడు పి.సి.రే. ఆ నాటి పరిస్థితులను గమనించి 'సైన్స్ కెన్ వెయిట్. బట్ స్వరాజ్ కెనాట్-అనే నినాదంతో స్వాతంత్రోద్యమంలోకి దూకిన శాస్త్రవేత్త ఆయన! "భారతరత్న ఇచ్చారు కదా అని ఎప్పుడూ మీ ప్రభుత్వాన్ని పొగడుతూ ఉంటానని అనుకోవద్దు. వాస్తవాలు కచ్చితంగా బయటపెడుతూ ఉంటాను."- అని నెహ్రూ అంతటి వాడితో నిక్కచ్చిగా వ్యవహారం నడిపినవాడు మోక్షగుండం విశ్వేశ్వరయ్య (1861-1962). ఆర్భాటాలకూ, ప్రచారాలకూ విలువ ఇవ్వకుండా సామాన్యుల్లో సామాన్యుడిగా బతికిన దేవేంద్ర మోహన్ బోస్ (1885-1975)కు ఒక దశలో నోబెల్ పురస్కార గ్రహీత పావెల్ వినమ్రంగా ఎందుకు కృతజ్ఞతలు చెప్పుకున్నాడూ? పోర్ట్ ట్రస్ట్‌లో గుమస్తాగా పనిచేసే శ్రీనివాస రామానుజన్ (1887-1920) గణితశాస్త్ర సూత్రీకరణలు ఎలా చేయగలిగాడు? విదేశాలలో చదవకుండానే, ప్రపంచంలోని పెద్ద పెద్ద ప్రయోగశాలలు సందర్శించాకుండానే, తనకు తానుగా కాకలుతీరిన శాస్త్రవేత్తగా తయారై, నోబెల్ సాధించగలగడం సి.వి.రామన్ (1888-1970)కు ఎలా సాధ్యమైంది? వంటి విషయాలు తెలుసుకుంటే ఆనాటి మహనీయుల వ్యక్తిత్వాలు స్పష్టంగా అర్థమవుతాయి. రికార్డుల కోసం వెర్రి మొర్రి పనులు చేస్తున్న నేటి యువతరం, రామన్ జీవితం లోని రికార్డులను ఛాలెంజ్ చేయగలరేమో తేల్చుకోవాలి! ఆయన ఆర్థిక శాఖలో ఉద్యోగం చేస్తూ భౌతిక శాస్త్రంలో నోబెల్ స్థాయి పరిశోధనలు చేశారు. జీవితంలో ఏదైనా సాధించాలంటే, చాలా వాటిని వదులుకోక తప్పదు-అన్నది ఆయన జీవితం చెప్తుంది.

## రైస్ మిల్లులను అకస్మాత్తుగా తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్...మొగిలి వెంకటేశ్వర్లు.

నెల్లూరు (ఇదినిజం ప్రతినిధి ): గురువారం జిల్లా సంయుక్త కలెక్టర్



మొగిలి వెంకటేశ్వర్లు నగరం లోని పలు రైస్ మిల్లులను అకస్మాత్తుగా పరిశీలించటం జరిగింది. దాన్యం సేకరణ మొదలవుతున్న కారణంగా మిల్లర్లు అందరూ కూడా బ్యాంకు గ్యారంటీలు సమర్పించవలసినదిగా మరియు అవసరమైనటువంటి క్వాలిటీ గోనిసంచులను మిల్లు వద్ద అందుబాటులో ఉంచుకుని దాన్యం కొనుగోలు కేంద్రం వారు అడిగిన వెంటనే గోను సంచులను పంపించే విధంగా సిద్ధంగా ఉండవలసినదిగా తెలియజేయటం జరిగింది. జిల్లా సంయుక్త కలెక్టర్ వారి వెంట జిల్లా పౌరసరఫరాల అధికారి జిల్లా మేనేజర్ పరువు సరఫరాల సంస్థ లీగల్ మెట్రాలజీ డిపార్ట్మెంట్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మరియు జీఎస్టీ కి సంబంధించినటువంటి శాఖల అధికారులు కూడా పాల్గొనడం జరిగింది.

## తిరుపతి పార్లమెంట్ జనశ్రేణులతో నాదెండ్ల మనోహర్ గారు ఆత్మీయ సమావేశం

**పార్లమెంట్ పరిధిలోని జనశ్రేణులందరు తప్పక హాజరు కావాలి రాజా రెడ్డి.**

సూళ్లూరుపేట డివిజన్ ఇన్చార్జి రేణిగుంట మండలం ఇది నిజం ప్రతినిధి.: తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గం రేణిగుంట మండలం లో జనసేన పార్టీ పీ.ఏ.సీ చైర్మన్, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ గారు ఈ ఆదివారం రేణిగుంట రోడ్ "కేఎస్ఆర్




కళ్యాణమండపం" నందు ఉదయం 9:30 గలకు.. తిరుపతి పార్లమెంట్ పరిధిలోని జనసేన పార్టీ నాయకులు, నియోజవర్గ ఇన్చార్జ్ లు, పిఓసి లు, వీరమహిళలు, జనసైనికులు, క్లస్టర్ ఇంచార్జిలు, వార్డు ఇంచార్జ్ లు ముఖ్య నేతలతో ఆత్మీయ సమావేశం నిర్వహిస్తారని శుక్రవారం తిరుపతి జనసేన పార్టీ నగర అధ్యక్షులు రాజారెడ్డి గారు మీడియా సమావేశంలో తెలియజేశారు. ఈ ఆత్మీయ సమావేశంలో నాదెండ్ల మనోహర్ గారితో పాటు సభ్యత్వ నమోదు పార్లమెంట్ ఇంచార్జ్, తిరుపతి శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులు గారు, ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ గార్లు పాల్గొంటారన్నారు. ఆదివారం జరగనున్న ఈ ఆత్మీయ సమావేశ కార్యక్రమమునకు తిరుపతి నియోజకవర్గ, పార్లమెంట్ నియోజకవర్గ జనశ్రేణులందరూ తప్పక పాల్గొన వలసిందిగా రాజా రెడ్డి గారు పిలుపునిచ్చారు. ఈ మీడియా సమావేశంలో బాబ్జి, సుమన్ బాబు, దినేష్ జైన్, సుధాకర్, రాజేష్ ఆచారి, శ్రావణ్, సుజిత్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

### జిల్లావ్యాప్తంగా విస్తృత "విజిబుల్ పోలీసింగ్ పల్లె నిద్ర"

**కార్యక్రమం ఏర్పాటు చేసిన జిల్లా ఎస్పీ ఎల్ .సుబ్బరాయుడు**

**ప్రజల భద్రతే లక్ష్యం నేరాలకు కట్టడి, శాంతి భద్రతలకు భరోసా ఇచ్చి నా ఎస్పీ :**

సూళ్లూరుపేట డివిజన్ ఇంచార్జి తిరుపతి ఇది నిజం ప్రతినిధి.:తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ ఎల్ సుబ్బరాయుడు ఐపిఎస్., గారి ఆదేశాల మేరకు తిరుపతి జిల్లా పోలీస్ శాఖ జిల్లావ్యాప్తంగా విస్తృత స్థాయిలో "విజిబుల్ పోలీసింగ్ పల్లె నిద్ర'' కార్యక్రమాన్ని కట్టుదిట్టంగా, నిరంతరంగా అమలు చేస్తోంది.




ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణతో పాటు జిల్లాలో శాంతి భద్రతలను మరింత బలోపేతం చేయడమే ప్రధాన లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టబడింది. ఈ కార్యక్రమం ద్వారా నేరాలకు ముందస్తు నియంత్రణ సాధించడంతో పాటు ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందిస్తూ, శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పేందుకు సమగ్ర చర్యలు తీసుకుంటున్నారు. నేర నియంత్రణపై కఠిన చర్యలు. జిల్లా వ్యాప్తంగా అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తూ గంజాయి సహా నిషేధిత మత్తు పదార్థాల అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలు, నేరప్రవృత్తులు కలిగిన వ్యక్తులపై కఠిన నిఘా కొనసాగిస్తున్నారు. ప్రత్యేక బృందాలతో రాత్రి పూట గస్తీలు, చెక్‌పోస్టుల వద్ద తనిఖీలు, సున్నిత ప్రాంతాలలో ఆకస్మికంగా తనిఖీలు చేసి దాడులు చేసిన, ఎవరైనా సరే మద్యం సేవించి రాత్రి వేళలో అరాచకాలు సృష్టించి దాడులు చేసిన వారి మీద కఠినమైన చర్యలు తీసుకుంటామని పోలీసు వారు తెలిపారు.

## వావిల్లా దొరువులో దశరథరామిరెడ్డి ఆధ్వర్యంలో వైభవంగా అన్నదాన మహోత్సవం!

**బ్రహ్మంగారి ఆశ్రమంలో ఘనంగా ఆధ్యాత్మిక పూజా కార్యక్రమాలు.**

**ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపుతున్న ముత్యాలమ్మ తల్లి ఆలయ చైర్మన్ దశరథరామిరెడ్డి.**

కోట. (ఇది నిజం ప్రతినిధి) సూళ్లూరుపేట: కోట మండలం కొత్తపట్నం పంచాయితీ పరిధిలోని వావిల్లా దొరువు గ్రామంలో ఆధ్యాత్మిక చైతన్యం వెల్లివిరిసింది. శ్రీ బ్రహ్మంగారి (గురుదేవుల) ఆశ్రమం వేదికగా, శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయ చైర్మన్ చిల్లకూరు దశరథరామిరెడ్డి ఆధ్వర్యంలో విశేష పూజా కార్యక్రమాలు మరియు భారీ అన్నదానం అత్యంత వైభవంగానిర్వహించబడ్డాయిఎటువంటి విరాళాల మీద ఆధారపడకుండా, తన సొంత డబ్బులతో ఇంత పెద్ద ఎత్తున ఆధ్యాత్మిక కార్యక్రమాలు, అన్నదానాలు చేయడం దశరథరామిరెడ్డి సేవా నిరతికి నిదర్శనంగా నిలిచిం ది. గురుదేవుల ఆశ్రమంలో స్వామివారికి శాస్త్రోక్తంగా జరిగిన ప్రత్యేక అభిషేకాలు, అలంకారాలు మరియు పూజా కార్యక్ర మాలను దశరథరామిరెడ్డి స్వయంగా దగ్గరుండి పర్యవేక్షిం చారు. ఆశ్రమాని కి విచ్చేసిన వందలాది మంది భక్తులకు, గ్రామస్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా, ఆయన స్వయంగా వద్దన కార్యక్రమాలను



పర్యవేక్షించి అందరికీ స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. ముత్యాలమ్మ తల్లి ఆలయ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహిస్తూనే, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల ద్వారా గ్రామస్తులందరినీ ఏకం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారు. "దశరథరామిరెడ్డి ఎంతో శ్రద్ధతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం వల్ల మా గ్రామానికి ఒక ప్రత్యేక ఆధ్యాత్మిక గుర్తింపు వస్తోంది" అని గ్రామ పెద్దలు మరియు భక్తులు హర్షం వ్యక్తం చేశారు. దైవ సేవయే పరమావధిగా భావించే చిల్లకూరు దశరథరామిరెడ్డి చొరవతో గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో మహిళలు, యువత మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. చిల్లకూరు దశరథరామిరెడ్డి చేస్తున్న ఇటువంటి సామాజిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామ అభివృద్ధికి మరియు ప్రజల మధ్య ఐక్యతకు దోహదపడుతున్నాయని పలువురు కొనియాడారు.

## సభను అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదు

**మండలి చైర్మన్ పదవిపై తమకు అపారమైన గౌరవం ఉందన్న మంత్రి అచ్చెన్నాయుడు**

**తిరుమల లడ్డూ అంశంపై కూటమి సభ్యులందరూ చర్చకు సిద్ధం**

**ఆరోపణలు కాదు...ఆధారాలతో చర్చకు రండి, ఎన్ని రోజులైనా ప్రభుత్వం రెడీ**

**సభాగౌరవంకాపాడాలి...అడ్డంకులు వద్దు**

**వైసీపీ సభ్యుల తీరుపై మంత్రి అచ్చెన్నాయుడు ఆగ్రహం**

అమరావతి, ఫిబ్రవరి 27: (ఇది నిజం ప్రతినిధి ): ఏపీ శాసన మండలిలో ఇటీవలి పరిణామాలపై వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రంగా స్పందించారు. శాసన మండలి చైర్మన్ పదవిపై కూటమి సభ్యులకు అపారమైన గౌరవం ఉందని స్పష్టం చేస్తూనే, సభ నిర్వహణకు అంతరాయం కలిగించే వైసీపీ సభ్యుల చర్యలను ఖండించారు.



కల్తీ నెయ్యి మరియు తిరుమల లడ్డూ అంశాలపై చర్చ విషయంలో మండలిలో గందరగోళం నెలకొనడం దురదృష్టకరమని మంత్రి పేర్కొన్నారు. చర్చకు ప్రభుత్వం పూర్తిగా సిద్ధంగా ఉన్నప్పటికీ, ప్రతిపక్ష సభ్యులు ఉద్దేశపూర్వకంగా సభను అడ్డుకోవడం బాధాకరమని అన్నారు. బీఏసీ సమావేశం ఏర్పాటు చేయాలని, ఎన్ని రోజులైనా చర్చకు తాము సిద్ధమని స్పష్టం చేశారు. సభలో మేము లేనివి మాట్లాడలేదు, ఉన్న విషయాలనే ప్రస్తావిస్తున్నాం. ప్రతిపక్ష సభ్యులు నోటీసు ఇవ్వకపోయినా, బీఏసీలో ఒప్పుకున్న అంశాలపై చర్చకు సిద్ధంగా ఉన్నాం. తిరుమల లడ్డూ అంశంపై మార్చి 4, 5, 6, 7 తేదీల్లో ఎన్ని రోజులైనా చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది అని మంత్రి తెలిపారు. చర్చ జరిగితే నిజాలు బయటపడతాయనే భయంతోనే ప్రతిపక్షం సభకు అంతరాయం కలిగిస్తోందని మంత్రి విమర్శించారు. ఏదైనా అంశాన్ని లేవనెత్తి చర్చకు ముందుకు రాకపోవడం ప్రతిపక్ష సభ్యుల అసమర్థతకు నిదర్శనమని అన్నారు. సభను సజావుగా నడవనీయకుండా వ్యవహరించడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని పేర్కొన్నారు. కూటమి సభ్యులందరూ చర్చకు సిద్ధంగా ఉన్నారని, ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరిస్తోందని మంత్రి స్పష్టం చేశారు. అసత్య ఆరోపణలతో ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నాలు ఫలించవని, వాస్తవాలు వెలుగులోకి వస్తాయని ఆయన అన్నారు.

## మంత్రి నారా లోకేష్ అధ్యక్షతన విద్యావ్యవస్థలో మరో విప్లవాత్మక మార్పునకు ప్రభుత్వం శ్రీకారం

**ఏపీ విద్యా శాఖలో సరి కొత్త చరిత్ర**



**విద్యాశాఖ మంత్రి నారా లోకేష్**

భాకరాపేట (ఇది నిజం ప్రతిని ) సూళ్లూరుపేట :దేశంలోనే ఈ ఘనత సాధించిన మొదటి రాష్ట్రంగా ఏపీ నిల్వనుంది. వచ్చే విద్యా సంవత్సరం (2026-27) నుండి ఒకటవ తరగతి నుంచి 8వ తరగతి వరకు ఏఐ ఆధారిత అభ్యాసాన్ని ప్రవేశపెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది, ప్రతి విద్యార్థి సామర్థ్యాన్ని గుర్తించి వారికి తగినట్లుగా పాఠాలను వాదించడం ఈ విధానం ముఖ్య ఉద్దేశం, కృత్రిమ మేధా సాయంతో విద్యార్థులకు కృష్ణమైన అంశాలు కూడా సులభంగా అర్థమవుతాయి, సాంకేతికతను ప్రాథమిక స్థాయి నుండి అందిస్తూ ప్రపంచ స్థాయి పోటీకి పిల్లలను సిద్ధం చేయడమే ఈ ప్రాజెక్టు యొక్క లక్ష్యం, ఇది మన రాష్ట్ర ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ బాబు గారు విప్లవాత్మక నిర్ణయాలు తీసుకోవడంలో రాష్ట్ర విద్యార్థినీ విద్యార్థులకు మంచి శుభ పరిణామం, తెలియజేశారు.

## నేడు (శనివారం) వేల్పులగుంటలో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పర్యటన



**ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు అందజేయనున్న మంత్రి**

అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు

నెల్లూరు, ఫిబ్రవరి 27 : (ఇదినిజం ప్రతినిధి ): అనుమసముద్రంపేట మండలం వేల్పులగుంట గ్రామంలో శనివారం ఉదయం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పర్యటించనున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్వహించనున్న చీ= భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి గారు పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు అందజేయనున్నారు. అలాగే రూ. 11 లక్షల వ్యయంతో నిర్మించిన సిమెంట్ రోడ్లకు ప్రారంభోత్సవం చేయనుండగా, మరో రూ. 2 లక్షలతో మంజూరు చేసిన నూతన సిమెంట్ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. రూ. 31 లక్షల 60 వేల జల్ జీవన్ మిషన్ నిధులతో నిర్మించనున్న రక్షిత మంచినీటి సరఫరా పథకానికి కూడా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం స్థానిక ఎస్సీ కాలనీలో టిటిడి శ్రీవాణి ట్రస్ట్ నిధులతో నిర్మించనున్న శ్రీ వినాయకస్వామి దేవస్థానం నిర్మాణానికి భూమిపూజ చేయనున్నారు.

## రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు



కలువాయి: ఫిబ్రవరి.( ఇది నిజం ప్రతినిధి ): ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కలువాయి సబ్ బ్రాంచ్ చైర్మన్ జీ. పెంచల పుల్లయ్య ఆధ్వర్యంలో కలువాయి మండలంలోని ప్రాథమిక పాఠశాల కు మరియు ప్రాథమిక ఉన్నత పాఠశాలో విద్యార్థులకు క్విజ్ మండల స్థాయి పోటీలు నిర్వహించరు. గుణాత్మక విద్యలో భాగంగా నిర్వహించిరు ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎస్ కలువాయి ఆదర్శ పాఠశాల (కలువాయి మెయిన్) ప్రథమ స్థానం కైవసం చేసుకున్నది ద్వితీస్తాను జడ్పీహెచ్ఎస్ పెన్నా బద్దవోలు, తృతీయ స్థానంలో ఎంపీపీ ఎస్ కలువాయి (వేస్ట్) పాఠశాల విద్యార్థులు గెలుపొందారు. అదేవిధంగా మండల స్థాయిలో తరగతులకు నిర్వహించిన రాత పరీక్ష నందు ప్రథమ స్థానం ఎంపీ యూపీఎస్ పర్ల కొండ ద్వితీయ స్థానంలో గవర్నమెంట్ కుల్లూరు హై స్కూల్, తృతీయ స్థానం బివిఎస్ఆర్ జడ్.పి.హెచ్.ఎస్ కలువాయి పాఠశాల విద్యార్థులు సాధించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి 2 ఎస్. జనార్దన్ రెడ్డి. కలువాయి క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు ఎస్డి అబ్బాస్ అలీ హాజరయ్యారు ఈ కార్యక్రమం గురించి మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించిన దానివల్ల విద్యార్థులు ఇంకా మెరుగుపడతాయని తెలియజేశారు అనంతరం గెలుపొందిన పాఠశాల సామర్థ్యం ప్రధానోపాధ్యాయులకు మరియు విద్యార్థులకు ఘనంగా సన్మానాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి కార్యనిర్వాహకులుగ కలువాయి రెడ్ క్రాస్ సబ్ బ్రాంచ్ ట్రెజరు సిహెచ్ మల్లికార్జున్ రెడ్డి మరియు బీ శ్రీనివాసులు. కార్యక్రమంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు సిఆర్ఎంటి కే మహేష్ పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి లక్ష్యంగా వీధిలైట్ల ఏర్పాటు సర్పంచ్ దయాకర్ గౌడ్



ఇది నిజం ప్రతినిధిమెదక్ కొల్చారం ఫిబ్రవరి 27: గ్రామ పంచాయతీ ఎన్నికల్లో తను నమ్మి గెలిపించినటువంటి గ్రామ ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా పలు అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు కొల్చారం మండల పోతంశెట్టి పల్లి సర్పంచ్ పాతూరి దయాకర్ గౌడ్ తెలిపారు. గ్రామంలో సర్పంచ్ ఎన్నికలకు ముందు స్తంభాలకు వీధిలైట్లు లేక రాత్రివేళలో ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని అందుకే ప్రతి స్తంభానికి 36వాట్ల మీడియం ఐమాక్స్ లైట్లు బిగిస్తున్నట్లు సర్పంచ్ దయాకర్ గౌడ్ తెలిపారు. మొదటి విడతలో భాగంగా 40 వీధిదీపాలను రెండో విడతలో మరొక 50 వీధి దీపాలను బిగించడం చేపట్టామని అభివృద్ధిలో భాగంగా ప్రతి స్తంభానికి వీధి దీపాలను వెలగించి ప్రజల చీకటి సమస్యలు పారద్రోలే దిశగా ముందుకు నడుస్తున్నానని ఆయన తెలిపారు

## చైర్మన్ అధికారులు విస్తృత పర్యటన



జహీరాబాద్ ఇది నిజం ప్రతినిధి ఫిబ్రవరి 26:సంగారెడ్డి జిల్లాలో శాసనసభనియోజకవర్గ కేంద్రమైన జహీరాబాద్ పురపాలక సంఘం పరిధిలోని 3,6,34 వార్డు లలో పురపాలక సంఘం చేర్మేన్ ఎండీ యూనూస్,కమీషనర్ జైత్ రాం గురు వారం మధ్యాహ్నం విస్తృతంగా పర్యటించారు.ఈసంధర్భంగా స్థానికుల తో మాట్లాడుతూ, బస్తీ అవసరాల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈకార్యక్రమరుఖలో ఆయా వార్డు లో కౌన్సిలర్ లు, పురపాలక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## సెట్విన్ సర్టిఫికెట్ల పంపిణీ

జహీరాబాద్ ఇది నిజం ప్రతినిధి: ఫిబ్రవరి 27:జహీరాబాద్ పట్టణంలోని సెట్విన్ కార్పొరేష న్ ద్వారా శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు గురువారం ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఎస్.ఉజ్వల్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ శిరీష రెడ్డి శిక్షణ ముగింపు కార్యక్రమం లోపాల్గొని, సర్టిఫికెట్ లను అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం




కల్పించిన ఈ అద్భుత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఉజ్వల్ రెడ్డి, శిరీష్ రెడ్డి సూచించారు. సెట్విన్ కార్పొరేషన్ ద్వారా నిరుద్యోగులకు వివిధ రంగాలపై శిక్షణ ఇస్తోందని, శిక్షణ పూర్తి చేసుకున్నవా రు సొంతగా వ్యాపారం చేసుకునే అవకాశం ఉందని సూచించారు. ఆర్థికంగా ఎదిగేందుకు ఇది గొప్ప అవకాశమని చెప్పారు. మున్సిపల్ అధికారి బసంత్ రెడ్డి, ట్రైనర్లు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మహిళలకు రక్షణగా పోష్ యాక్ట్

జహీరాబాద్ ఇది నిజం ప్రతినిధ్ ఫిబ్రవరి 27:మహిళా శిశు సంక్షేమ శాఖ, మహిళా సాధి కారత ఆధ్వర్యంలో జహీరాబాద్ ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో పనిచేసే ప్రదేశాల్లో మహి ళలపై లైంగిక వేధింపుల నివారణ చట్టం 'పోష్ యాక్ట్'పై గురువారం అవగాహనా కా ర్యక్రమం నిర్వహించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగిన ఈ



కార్యక్రమంలో మహిళలకు సురక్షితమైన పని వాతావర ణం, చట్టాలపై అవగాహన పెంపొందించా రు. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా మహిళా శిశు, వికలాంగ, వయోవృద్ధుల సంక్షేమ శాఖ జిల్లా అధికారి లలిత కుమారి మాట్లాడుతూ, పనిచేసే ప్రదేశాల్లో మహిళలు ఎదుర్కొనే లైంగిక వేధింపుల నుంచి రక్షణకు పోష్ యాక్ట్ ఎంతో కీలకమని తెలిపారు. ప్రతి కార్యాల యంలో తప్పనిసరిగా అంతర్గత ఫిర్యాదు కమిటీ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉం దన్నారు. లోకల్ కమిటీ పాత్ర, ఫిర్యాదు చేసే విధానం, అలాగే మహిళలు ఆన్లైన్ ద్వారా ఫిర్యాదు చేయడానికి వీలుగా సీబాక్స్ పోర్టల్ గురించి ఆమె వివరించారు. మహిళలు భయ పడకుండా తమ హక్కుల కోసం ముందుకు రావాలని లలితకుమారి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఐసీడీఎస్ ప్రా జెక్టు సీడీపీవో సుశీల, తహసీల్దార్ దశరథ్, మహిళా సాధికారత కేంద్రం జిల్లా సమన్వ యకర్త పల్లవి, న్యాయవాదులు రుద్రయ్య, ఐసీడీఎస్ ప్రాజెక్టు సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి జిల్లా పోలీస్ శాఖ.లిజిల్లావ్యాప్తంగావిస్తృత "విజిబుల్ పోలీసింగ్ పల్లె నిద్ర" కార్యక్రమం

### ప్రజల భద్రతే లక్ష్యం..నేరాలకు కట్టడి, శాంతి భద్రతలకు భరోసా











తిరుపతి. (ఇది నిజం ప్రతినిధి) సూళ్లూరుపేట:తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ ఎల్ సుబ్బరాయుడు ఐపిఎస్., గారి ఆదేశాల మేరకు తిరుపతి జిల్లా పోలీస్ శాఖ జిల్లావ్యాప్తంగా విస్తృత స్థాయిలో "విజిబుల్ పోలీసింగ్ – – పల్లె నిద్ర'' కార్యక్రమాన్ని కట్టుదిట్టంగా, నిరంతరంగా అమలు చేస్తోంది. ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణతో పాటు జిల్లాలో శాంతి భద్రతలను మరింత బలోపేతం చేయడమే ప్రధాన లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టబడింది. ఈ కార్యక్రమం ద్వారా నేరాలకు ముందస్తు నియంత్రణ సాధించడంతో పాటు ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందిస్తూ, శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పేందుకు సమగ్ర చర్యలు



తీసుకుంటున్నారు.నేర నియంత్రణపై కఠిన చర్యలు.జిల్లా వ్యాప్తంగా అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తూ గంజాయి సహా నిషేధిత మత్తు పదార్థాల అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలు, నేరప్రవృత్తులు కలిగిన వ్యక్తులపై కఠిన నిఘా కొనసాగిస్తున్నారు.ప్రత్యేక బృందాలతో రాత్రి పూట గస్తీలు, చెక్‌పోస్టుల వద్ద తనిఖీలు, సున్నిత ప్రాంతాలలో ఆకస్మిక దాడులు నిరంతరం గా ఉంటుందని తెలియజేశారు.

## జిల్లాలో పలు ప్రాంతాలలో ఫుడ్స్ సేఫ్టీ శాఖ ఆకస్మిక తనిఖీలు

నెల్లూరు(ఇదినిజం ప్రతినిధి ):శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో ఫుడ్స్ సేఫ్టీ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలోని పలు ప్రాంతాలలో ఆకస్మిక తని ఖీలు నిర్వహి ంచబడినవి. నెల్లూరు నగర పరిధిలోని మాగుంట లేఅవుట్, బాలాజీ నగర్, దర్గామిట్ట, బీవీ నగర్ ప్రాంతాలలో ఉన్న పాల డైరీ లను పరిశీ లించడమైనది. ఈ



తనిఖీల సందర్భంగా ప్రజలకు విక్రయించబడుతున్న పాలు మరియు పాల ఉత్పత్తులైన పెరుగు, నెయ్యి, కోవా, పనీర్ మొదలైన వాటి నమూనాలను సేకరించడమైనది. సేకరించిన నమూనాలను Food Safety and Standards Authority of India (FSSAI) అనుమతి పొందిన మరియు రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిన జాతీయ ప్రమాణాల ప్రయోగశాలలకు నాణ్యత పరీక్షల నిమిత్తం పంపించడమైనది.పరీక్షల నివేదికలను అనుసరించి పాలు లేదా పాల ఉత్పత్తుల్లో ఏవైనా కల్తీ పదార్థాలు ఉన్నట్లు గాని, లేదా తగిన నాణ్యత ప్రమాణాలు లేవని నిర్ధారణ అయినట్లయితే చట్ట ప్రకారం తీవ్రమైన చర్యలు తీసుకోబడును.శుద్ధి పరీక్షల్లో సబ్‌స్టాండర్డ్ నివేదిక వచ్చిన పక్షంలో, జిల్లా జాయింట్ కలెక్టర్ గారు సంబంధిత వ్యాపారిపై రూ.5,00,000/- (ఐదు లక్షలు) వరకు జరిమానా విధించగలరు.అలాగే, శుద్ధి నమూనాలు ఆరోగ్యానికి హానికరమని లేదా సురక్షిత ఆహారం కాదని నివేదిక వచ్చిన పక్షంలో, సంబంధిత వ్యాపారిపై క్రిమినల్



కేసు నమోదు చేయబడును. సంబంధిత న్యాయస్థానం ఏడు సంవత్సరాల వరకు కారాగార శిక్షతో పాటు రూ.10,00,000/- (పది లక్షలు) వరకు జరిమానా విధించగలదు.కాబట్టి జిల్లాలోని రైతుల నుండి పాలు సేకరించే ఏజెంట్లు, చిల్లింగ్ సెంటర్లు, పాల డైరీలు మరియు ఇతర వ్యాపారులు ఎట్టి పరిస్థితుల్లోనూ కల్తీకి పాల్పడకుండా, స్వచ్ఛమైన పాలు మరియు పాల ఉత్పత్తులను ప్రజలకు అందించవలసిందిగా హెచ్చరించడమైనది.అదేవిధంగా, ప్రతి వ్యాపారి Food Safety and Standards Authority of India (FSSAI) వారి లైసెన్స్ లేదా రిజిస్ట్రేషన్‌ను తప్పనిసరిగా FoSCoS (Food Safety Compliance System) పోర్టల్ ద్వారా పొందియుండవలెను.ఈ తనిఖీలు నిరంతరంగా కొనసాగించబడును అని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

## భక్తుల భద్రత విధుల కర్తవ్య నిర్వహణకు సీఐ మురళీకృష్ణ కు గుర్తింపు సత్కారం



సూళ్లూరుపేట (ఇది నిజం ప్రతినిధి ) :వైకుంఠ ఏకాదశి, రథసప్తమి, మహాశివరాత్రి పండుగల సందర్భం లో అవాంఛనీ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన సమగ్ర భద్రత చర్యలు చేపట్టి విధులు నిర్వహించిన పోలీసు సిబ్బందికి ప్రశంసలు దక్కాయి, శుక్రవారం నిర్వహించిన తిరుపతి జిల్లా క్రైమ్ మీటింగ్లో తిరుపతి జిల్లా ఎస్పీ,ఎల్. సుబ్బారాయుడు చేతులు మీదుగా సూళ్లూరుపేట సీఐ ఎం మురళీకృష్ణ కు ప్రశంసా పత్రం అందజేయడం జరిగింది. శివరాత్రి పండుగ సమయంలో ప్రజలు రద్దీ అధికంగా ఉన్నప్పటికీ, ఉన్నతమైన ప్రణాళికతో శాంతి భద్రతలను కాపాడటంలో పోలీసు సిబ్బంది చేసిన కృషిని ఎస్పీ అభినందించారు. ఈ సందర్భంగా సీఐ మురళీకృష్ణ మాట్లాడుతూ విధులు నిర్వహణలో అంకితభావంతో పనిచేసిన ప్రతి అధికారికి మరియు సిబ్బందికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేశారు అందరి సహకారంతోనే పండుగలు ప్రశాంతముగా, సజావుగా నిర్వహించగలిగామని పేర్కొన్నారు.

## తొండవాడ గ్రామపంచాయతీ గ్రామస్తులు పైపులైన్లు ఏర్పాటు చేయమని చంద్రగిరి మండల అభివృద్ధి అధికారి విన్నపం

సూళ్లూరుపేట డివిజన్ ఇన్చార్జి చంద్రగిరి మండలం ఇది నిజం ప్రతినిధి : తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గ తొండవాడ గ్రామపంచాయతీ లో తేదీ 27.02.2026 దీన శుక్రవారం చంద్రగిరి మండల అభివృద్ధి అధికారిని కలవడం జరిగింది . గ్రామస్తులు పైపులైన్లు ఏర్పాటు చేయమని గ్రామములో డ్రైనేజీ రోడ్లకు ఇబ్బంద లేకుండా చేయమని



మండల అభివృద్ధి అధికారి వారికి విన్నవించగా వారు వెంటనే పంచాయతీ సెక్రటరీ పిలిపించి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. మరియు తోండవాడ గ్రామ పంచాయతీ సెక్రటరీ అక్కడికి వెళ్లి ఆ గ్రామంలో ఉన్న కాలువలను పరిశీలించి వెంటనే వాటిని సరి చేస్తాను అని చెప్పి గ్రామస్తులకు హామీ ఇవ్వడం జరిగింది. అయితే చంద్రగిరి మండలం తొండవాడ పంచాయతీకి,చంద్రగిరి పంచాయతీకి చెందిన డ్రైనేజ్ వాటర్ ని పైపులైన్ల ద్వారా మా గ్రామానికి ఉత్తరం గా గల స్వర్ణముఖి వంకలో సుమారు రెండు సంవత్సరాల క్రితం వదిలినారు. సదరు డ్రైనేజీ నీళు మా గ్రామానికి ఆనుకొని ఉన్న కారణంగా మేము ఇబ్బందులకు గురి అవుతున్నాము. తిరిగి ఇదే తరహాలో ప్రస్తుతం చంద్రగిరి డ్రైనేజీ వాటర్ ని పైప్ లైన్ ల ద్వారా మా గ్రామానికి దక్షిణం వైపుగల హైవే రహదారి ఆనుకుని ఉంటున్న బిర్లా శ్లోక పాఠశాల సమీపంలో వదలటానికి పనులు జరుగుతున్నాయి. సదరు బిర్లా శ్లోక పాఠశాలలో సుమారు 600 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. ఇదివరకే మా గ్రామానికి ఉత్తర వైపు దిశగా చంద్రగిరి డ్రైనేజీ వాటర్ వదిలి తిరిగి మా గ్రామానికి దక్షిణం వైపు కూడా డ్రైనేజీ వాటర్ వదలటానికి పనులు చేస్తూ గ్రామస్తులైన మమ్మల్ని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఈ కారణంగా ఆ గ్రామస్తులైన మేము అనారోగ్యం పాలు కావడమే కాకుండా మా తాగునీరు కూడా కలుసితమై తరచూ రోగాల బారినపడుతున్నాము. మా గ్రామానికి ఉత్తరం వైపు గల ఆగస్తేశ్వర స్వామి ఆలయం వద్దకు వచ్చే భక్తులు స్నానం ఆచరించడానికి కూడా స్వర్ణముఖి నదిలో నీరు కాలుష్యతమై దుర్గంధ భరితంగా ఉంటున్నాయి. దయ తలిచి చంద్రగిరి డ్రైనేజీ వాటర్ ను మా గ్రామానికి దూరంగా వదిలే ప్రయత్నాలు చేసి మాకు న్యాయం చేయవలసిందిగతొండవాడ గ్రామం పంచాయతీ ప్రజలు. అధికారులను కోరారు.

## బెజవాడ శ్రీ కనకదుర్గమ్మ మహాకుంభాభిషేకానికి కంచి పీఠాధిపతులకు ఆహ్వానం




ఇది నిజం ప్రతినిధి: ఎన్ఎన్ఆర్ ఎన్టీఆర్ జిల్లా విజయవాడపశ్చిమ.ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న జగన్మాత శ్రీ కనకదుర్గమ్మ దేవస్థానంలో త్వరలో నిర్వహించ తలపెట్టిన అత్యంత పవిత్రమైన 'మహాకుంభాభిషేక' మహోత్సవానికిసన్నాహాలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ మహత్తర ఆధ్యాత్మిక కార్యక్రమానికి కంచి కామకోటి పీఠాధిపతులను ఆహ్వానించేందుకు దుర్గగుడి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ . ఆలయ కార్యనిర్వహణాధికారి వి.కె. సీనా నాయక్. కంచి పుణ్యక్షేత్రానికి వెళ్లారు.ఈ సందర్భంగా కంచి మహాస్వామి జగద్గురు శ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ స్వామి వారిని మర్యాదపూర్వకంగా కలిసి, పాదాభివందనం చేసి మహాకుంభాభిషేక ఆహ్వాన పత్రికను అందజేశారు. అమ్మవారి ఆశీస్సులతో జరగనున్న ఈ మహాక్రతువుకు విచ్చేసి భక్తులనుఅనుగ్రహించాలని వారు మహాస్వామి వారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఆలయ మర్యాదలతో మహాస్వామి వారికి అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదాలను అందజేసిన ఫోటోలు

## సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం. 4000 కేజీల ప్లాస్టిక్ సీజ్ చేసిన ప్రజారోగ్య సిబ్బంది.

ఇది నిజం ప్రతినిధి:ఎన్ఎస్ఆర్ ఎన్టీఆర్ జిల్లా విజయవాడ పశ్చిమ మున్సిపల్ కార్పొరేషన్..విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్





ధ్యానచంద్ర ఆదేశాల మేరకు సింగిల్ యూస్డ్ ప్లాస్టిక్ బ్యాన్ లో భాగంగా, నగర పరిధిలో గల అన్ని డివిజన్లో విస్తృతంగా సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం పై డ్రైవ్ నిర్వహించి 4000 కేజీ ప్లాస్టిక్ ని సీజ్ చేశారని, విజయవాడ నగరపాలక సంస్థ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జునరావు తెలిపారు..ఈ సందర్భంగా చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్. మాట్లాడుతూ నగర పరిధిలో ఉన్న అన్ని షాపుల్లో శానిటరీ సూపర్వైజర్, ఇన్స్పెక్టర్ మరియు సెక్రెటరీలతో శుక్రవారం పలు షాపులను తనిఖీ చేసి రైడ్ నిర్వహించి 4000 వేల కేజీల సింగిల్ న్యూస్ ప్లాస్టిక్ను సీజ్ చేసి, 3 లక్షల రూపాయల జరిమానా విధించారని తెలిపారు. అందులో అత్యధికంగా 37వ డివిజన్లో వారికి 120 మైక్రాల కన్నా మందము తక్కువ గల క్యారీ బ్యాగులువాడుతున్నందుకు సుమారు 250 కేజీ కవర్లు సీజ్ చేసి =ం. 1,80,000/- రూపాయలు జరిమాన విధించారని తెలిపారు.పర్యావరణహితమైన వస్తువులే వాడాలని, ఒకసారి వాడిపడేసే ప్లాస్టిక్ వస్తువుల వల్ల పర్యావరణానికి హాని కలుగుతుందని, ప్రజలకు, వినియోగదారులకు, అమ్మేవారికి, ప్రజారోగ్యం సిబ్బంది అవగాహన కల్పించారు. 120 మైక్రోన్ల కంటే తక్కువగా ఉన్న సింగిల్ యూస్ ప్లాస్టిక్ వస్తువులు భూమిలో కలవకుండాపర్యావరణానికి హాని కల్పించేవని వారికి చెప్పి, కేవలం పర్యావరణహితమైన గుడ్డ సంచులు, జ్యూట్ బాగులు, పేపర్ కవర్లు, వాడాలని వాళ్లకి అవగాహన కల్పించారు.

## పేదలకు ప్రైవేటు పాఠశాలలో ఉచిత ప్రవేశాలకు దరఖాస్తు



రాజంపేట ఇది నిజం ప్రతినిధి: 2026-27 సంవత్సరానికి గాను 2009 ప్రకారం అన్ని ప్రైవేటు పాఠశాలలో ఒకటవ తరగతిలో ఉచితంగా చేరెందుకు ప్రవేశాలకు ఫిబ్రవరి 20 నుంచి ఆన్లైన్ దరఖాస్తులు స్వీకరిస్తున్నారని రాజంపేట మండల విద్యాశాఖ అధికారులు రఘునాథరాజు, డి. సుబ్బరాయుడు తెలిపారు. ఈ మేరకు వారు రాజంపేట మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో శుక్రవారం ఇందుకు సంబంధించిన ప్రచార పత్రాలను విడుదల చేసి మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరు తమ పరిధిలోని గ్రామ సచివాలయంలో కానీ, మీ సేవలో గాని, ఆన్లైన్ సెంటర్ లో గానీ దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఐఎస్ కోఆర్డినేటర్ జిలానీ, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాదర్బార్ ..చమర్తి

రాజంపేట(ఇది నిజం ప్రతినిధి:): ప్రజా సమస్యల పరిష్కారానికి " ప్రజాదర్బార్" కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు.శుక్రవారం నాడు స్థానిక పార్టీ కార్యాలయం నందు నియోజకవర్గ స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజాదర్బార్ ను చమర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ ప్రజాదర్బార్ లో వచ్చిన సమస్యలను ఆయా శాఖల అధికారులు పరిశీలించి సమస్యలు పరిష్కరించాలని,ఆ సమస్యపై అవగాహన కల్పించాల్సిన



బాధ్యత అధికారులదే అని చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు.అంతకుముందు ప్రజాదర్బార్ నందు స్వయంగా అర్జీలను స్వీకరించి అర్జీదారులతో మాట్లాడుతూ వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారం కొరకు సంబంధిత అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు రవికుమార్ నాయుడు,పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు అనసూయదేవి,సర్పంచ్ కోటయ్య నాయుడు,మాజీ పట్టణ అధ్యక్షులు సంజీవరావు,సొసైటీ డైరెక్టర్లు బండారు రెడ్డి శేఖర్ గౌడ్,పరశురాం నాయుడు,మాజీ మండల ఉపాధ్యక్షులు సతీష్ రాజు,తెలుగు యువత రాష్ట్ర నాయకులు రేవూరి నరసింహ,తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు జగదాభి పాండురాజు,వార్డు అధ్యక్షులు అంజిబాబు,పీరు సాహెబ్, పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ - చమర్తి

రాజంపేట(ఇది నిజం ప్రతినిధి:): ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా ఆరోగ్య సేవలు లభించని వ్యాధులకు వైద్య సహాయం నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తుందని



నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు పేర్కొన్నారు.శుక్రవారం నాడు స్థానిక నియోజకవర్గ పార్టీ కార్యాలయం నందు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ?34,05,462 మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు చమర్తి జగన్ మోహన్ రాజు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందని చమర్తి విమర్శించారు.అంతే కాకుండా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక సీఎంఆర్ఎఫ్ ను పునరుద్ధరించి,అపన్న హస్తంగా నిలుస్తుందన్నారు. అంతకు ముందు లబ్ధిదారులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు కి,నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు లాకు లబ్ధిదారులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు రవికుమార్ నాయుడు,పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు అనసూయదేవి,సర్పంచ్ కోటయ్య నాయుడు,మాజీ పట్టణ అధ్యక్షులు సంజీవరావు,సొసైటీ డైరెక్టర్లు బండారు రెడ్డి శేఖర్ గౌడ్,పరశురాం నాయుడు,మాజీ మండల ఉపాధ్యక్షులు సతీష్ రాజు,తెలుగు యువత రాష్ట్ర నాయకులు రేవూరి నరసింహ,తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు జగదాభి పాండురాజు,వార్డు అధ్యక్షులు అంజిబాబు,పీరు సాహెబ్,తదితరులు పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## బోగోలు మండలంలోని పాఠశాలల్లో ఎం.ఈ. ఓ తనిఖీ విద్యార్థుల ప్రతిభపై హర్షం

నెల్లూరు జిల్లా బిట్రగుంట ఇది నిజం ప్రతినిధి:బోగోలు మండల విద్యాశాఖాధికారి నేతృత్వంలో శుక్రవారం బోగోలు మండలంలోని పలు పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించడం జరిగింది. ఈ సందర్శనలో భాగంగా



వీరారా బోగోలు రాజ పాఠశాల, వీరారా బోగోలు మెయిన్ పాఠశాల మరియు ాూాూాెౌ= (గురుకుల) పాఠశాలను తనిఖీ చేసి, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. GFLN అమలు తీరుపై ప్రత్యేక దృష్టి ప్రాథమిక పాఠశాలల్లో GFLN (Global Foundational Literacy and Numeracy) అమలు తీరును ఎం.ఈ.ఓ క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు కింది అంశాలపై దిశానిర్దేశం చేశారు వర్క్ బుక్స్ కరెక్షన్, సిలబస్ పూర్తి చేయడం మరియు FA-4 మార్కుల ఎంట్రీ ప్రక్రియను తనిఖీ చేశారు.తెలుగు, ఇంగ్లీష్ చదవడం, రాయడం మరియు గణితంలో చతుర్విధ ప్రక్రియల (Addition, Subtraction, Multiplication, Division) వేగాన్ని పరీక్షించారు.బోగోలు రాజ పాఠశాలలో ఒకటో తరగతి విద్యార్థులకు అబాకస్ చట్రం ఉపయోగించి సులభంగా లెక్కలు ఎలా చేయాలో ఉపాధ్యాయులకు వివరించారు.విద్యార్థుల ప్రతిభతనిఖీ సమయంలో విద్యార్థులు కనబరిచిన ప్రతిభ అధికారులను ఆకట్టుకుంది:విద్యార్థులు బోర్డుపై 1 నుండి 20 వరకు అంకెలను ఇంగ్లీష్లో రాయడమే కాకుండా, చిన్న చిన్న వాక్యాలను ఇంగ్లీష్లో అనర్గళంగా మాట్లాడారు.పండ్లు, కూరగాయలు, వారాలు మరియు నెలల పేర్లను స్పెల్లింగ్లతో సహా బోర్డుపై రాసి చూపించారు. మెయిన్ పాఠశాల విద్యార్థులు ఇంగ్లీష్ వాక్యాలను ధారాళంగా చదివి వినిపించారు. విద్యార్థులు ఇంగ్లీష్ గ్రామర్లో ఆర్టికల్స్ మరియు ప్రిపోజిషన్స్ గురించి చక్కగా వివరించారు. "GFLN ప్రోగ్రాం ద్వారా విద్యార్థుల్లో గణనీయమైన ప్రగతి కనిపిస్తోంది. ఇది విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తుంది." - మండల విద్యాశాఖాధికారి, బోగోలు.పదో తరగతి '100 డేస్ ప్లాన్' పరిశీలన అనంతరం బోగోలు ఏపీ ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ (గురుకుల) పాఠశాలను సందర్శించి, పదో తరగతి విద్యార్థుల కోసం అమలు చేస్తున్న 100 డేస్ ప్రోగ్రామ్ను సమీక్షించారు.పాఠశాలలోని 77 మంది విద్యార్థుల్లో 60 మంది 'షైనింగ్ స్టార్స్' (ఉత్తమ ప్రతిభావంతులు) గా ఉండటం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.మిగిలిన విద్యార్థులను కూడా వంద రోజుల ప్రణాళిక పూర్తయ్యేలోపు 'షైనింగ్ స్టార్స్' స్థాయికి తీసుకువస్తామని ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళా సాధికారత, స్వయం ఉపాధి కల్పన.

### సేవలు అందిస్తున్న సంయుక్త సేవా సంస్థను అభినందించిన డిప్యూటీ కలెక్టర్, కావలి ఇన్ ఛార్జ్ ఆర్డీవో ఎన్.రాజశేఖర్.



నెల్లూరు జిల్లా కావలి ఇది నిజం ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ూ4 కార్యక్రమంలో భాగంగా నెల్లూరు జిల్లా, కావలి పట్టణం తుఫాన్ నగర్లో ఆటో డ్రైవర్ సురేంద్ర నిర్వహిస్తున్న సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో నెల్లూరు పట్టణానికి చెందిన కె.శ్రీనివాసరావు, కె.సాయి చైతన్యల సహకారంతో క్రీ.శే. ఎన్ సి లలిత, వారి కుమారుడు జై సాయి రాం భావన్ ల జ్ఞాపకార్థం 20 మంది మహిళలకు స్వయం ఉపాధి నిమిత్తం మూడు నెలల పాటు ఉచిత కుట్టు శిక్షణా తరగతులను నిర్వహించడం జరిగింది. మూడు నెలల శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు నేడు కావలి ఆర్డీవో సమావేశ మందిరంలో డిప్యూటీ కలెక్టర్, కావలి ఇన్ ఛార్జ్ ఆర్డీవో ఎన్.రాజశేఖర్ చేతుల మీదుగా సర్టిఫికెట్స్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కావలి నియోజకవర్గ యంగ్ ప్రొఫెషనల్, పీ4 కో ఆర్డినేటర్ గుండెమడుగుల సత్యానందం, సంయుక్త సేవా సంస్థ సభ్యులు వేలూరు జయచంద్ర నాయుడు, డాక్టర్ విజయ భాస్కర రావు, పి ఐ జాఫర్ ఖాన్, కుట్టు శిక్షణా ట్రైనర్ షేక్ అయేషా, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర, మరియు సీవీఏపీ యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డిప్యూటీ కలెక్టర్, కావలి ఇన్ ఛార్జ్ ఆర్డీవో ఎన్.రాజశేఖర్ మాట్లాడుతూ.. సంయుక్త సేవా సంస్థ ద్వారా పేదలకు చేస్తున్న సేవలు అమూల్యంగా ఉన్నాయని, ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. పేద మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణ ఇవ్వడమే కాకుండా స్వయం ఉపాధి నిమిత్తం నిమిత్తం కుట్టు మిషన్లు అందజేయడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ శిక్షణకు ఆర్థిక సహాయాన్ని అందజేసిన కె.శ్రీనివాసరావు, కె.సాయి చైతన్యలను ప్రత్యేకంగా అభినందించారు. మహిళా సాధికారత కోసం కృషి చేస్తున్న సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ఆటోడ్రైవర్ సురేంద్రను అభినందించారు.అనంతరం కుట్టు శిక్షణ నేర్చుకున్న మహిళలకు సర్టిఫికెట్స్, కుట్టు మిషన్లు అందజేశారు.

## కావలిలో పోక్సో కేసు నమోదు

### కావలి పట్టణంలో సభ్య సమాజం తలదించుకునే దారుణ ఘటన వెలుగుచూసింది


నెల్లూరు జిల్లా, కావలి ఇది నిజం ప్రతినిధి: ఇద్దరు మైనర్ బాలికలపై ఓ వృద్ధుడు అసభ్యకరంగా ప్రవర్తించిన ఘటన స్థానికంగా కలకలం



రేపింది.కావలి లోని సౌత్ జనతా పేటలో ఓ ప్రభుత్వ పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న ఇద్దరు చిన్నారులను లక్ష్యంగా చేసుకున్న "చుండూరు జ్ఞానానంద ప్రసాద్ (57)" అనే వ్యక్తి, వారి పట్ల అత్యంత అసభ్యంగా ప్రవర్తించాడు. మిక్చర్, నూడుల్స్ ఉచితంగా ఇస్తానని, డబ్బులు ఇస్తానని ఆశచూపి మాయమాటలతో బాలికలను తన ఇంటికి తీసుకెళ్లాడు.అక్కడ వారిపై అసభ్యకరంగా ప్రవర్తించారు.బాధిత బాలికల తల్లిదండ్రులు ఫిర్యాదు చేయడంతో పోలీసులు తక్షణమే స్పందించారు.నిందితుడు చుండూరు జ్ఞానానంద ప్రసాద్ను పోలీసులు అరెస్ట్ చేశారు.నిందితుడిపై పోక్సో (ూాజూా) చట్టంతో పాటు దీమీా సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.నిందితుడిని పోలీసులు రిమాండ్కు తరలించారు.కావలి డీఎస్పీ కార్యాలయంలో టౌన్-2 సీఐ గిరిబాబుతో కలిసి డీఎస్పీ శ్రీధర్ ఈ వివరాలను మీడియాకు వెల్లడించారు. చిన్నారుల పట్ల అసభ్యంగా ప్రవర్తించినా, అఘాయిత్యాలకు పాల్పడినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తీవ్రంగా హెచ్చరించారు.

## ముక్కంటి సేవలో కేంద్ర మాజీ మంత్రి...

శ్రీకాళహస్తి, ఇది నిజం ప్రతినిధి: ఙంద్ర మాజీ మంత్రి పనపాక లక్ష్మి శుక్రవారం శ్రీకాళహస్తీశ్వరాలయాన్ని సందర్శించారు. స్వామి అమ్మవార్లను



దర్శించుకున్న తర్వాత వేద పండితులు ఆశీర్వదించారు. దేవస్థానం అధికారులు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ధర్మకర్తల మండలి సభ్యుడు గురప్ప శెట్టి ఆమెకు స్వాగతం పలికి ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేయించారు

## కొత్తపట్నం గోవిందపల్లి పట్టపు పాలెం గ్రామాలకు బ్రిడ్జి నిర్మాణం ఏర్పాటు చేస్తున్న గూడూరు ఎమ్మెల్యే పాశీం సునీల్ కుమార్.




సూళ్లూరుపేట డివిజన్ ఇన్చార్జి అమరావతి ఇది నిజం ప్రతినిధి : శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా గూడూరు నియోజకవర్గం కోట మండలంలో ఉన్న గ్రామాల్లో కొత్తపట్నం పంచాయతీ గోవిందపల్లి పట్టపు పాలెం గ్రామాలకు రోడ్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ఆ గ్రామాలకు ఎమ్మెల్యే వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుని వారినిపరామర్శించి రోడ్డు నిర్మాణం పనులకు ప్రపోజల్ తయారు చేయించి ప్రభుత్వానికి పంపించి రోడ్డు నిర్మాణం పనులు ఏర్పాటు చేస్తానని ఆ గ్రామ ప్రజలకు ఆయన హామీ ఇవ్వడం జరిగింది ఈ విషయమై ఈరోజు అసెంబ్లీలో ఈ గ్రామాల గురించి చర్చించి ముఖ్యమంత్రి గారితో మాట్లాడి ఏర్పాటు చేయడం జరిగింది. అయితే అమరావతి అసెంబ్లీ సమావేశం లో భాగంగాజీరో అవర్ లో శాసన సభ్యులు పాశిం సునీల్ కుమార్ గారు మాట్లాడుతూ గత ప్రభుత్వ నిరంకుశ పాలనకు నిరసనగా మత్స్యకారులు అందరు కూటమి ప్రభుత్వం కు మద్దతుగా నిలిచారు.మత్సకారులకు భరోసాగా కూటమి ప్రభుత్వం 20 వేలు అందించాము కోట మండలం కొత్తపట్నం పంచాయతీ గోవిందపల్లి, గోవిందపల్లి పట్టపు పాలెం లో రోడ్లు భవనాల శాఖ రహదారి కింద 5 గ్రామాలను కలుపుతూ కాజ్ వే ఉందని,వర్షాకాలంలో తుఫానులు వచ్చినపుడు స్వర్ణముఖి నది, చల్ల కాలువ మరియు మామిడి కాలువల ద్వారా వచ్చే నీరు ఈ కాజ్ వే గుండ ప్రవహిస్తాయి,ఇలా వరదలు వచ్చినపుడు ఈ గ్రామానికి రాకపోకలు దాదాపుగా 10 రోజులు పూర్తిగా నిలిచిపోవడం వలన చదివుకునే పిల్లలు స్కూల్ కీ వెళ్లలేని పరిస్థితి, వైద్యం కూడా సరిగా అందక చాలా మంది ప్రాణాలు కోల్పోయారని అన్నారు,గతంలో నేను శాసన సభ్యులుగా ఉన్నపుడు దీని విషయమై రోడ్లు భవనాల శాఖ అధికారులతో మాట్లాడి బ్రిడ్జ్ నిర్మాణం కు ప్రపోసల్ తయారు చేయించి ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చాం మనం ఓడిపోవడం వలన వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఆ ప్రభుత్వం ఆ గ్రామం గురించి అసలు పట్టించుకోలేదని అన్నారు ఆ బ్రిడ్జ్ నిర్మాణంకు దాదాపుగా 6 కోట్లతో ప్రపోసల్స్ తయారు చేసున్నామని, అది నిర్మిస్తే ఆ గ్రామాల ప్రజలకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు.ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు గారు ఈ విషయం ను పరిగణలోకి తీసుకుని మత్స్యకార గ్రామ ప్రజలకు కాజ్ వే బ్రిడ్జ్ ని ఏర్పాటు చేసి మత్స్యకార కుటుంబాలను ఆదుకోవలసినదిగా కోరుతున్నాను.

## ఆటో ఢీకొని వ్యక్తి మృతి

ఇది నిజం ప్రతినిధిఃపాపన్నపేట, 27 ఫిబ్రవరి, ఆటో డికోని వ్యక్తీ మృతి చెందగా కుటుంబీకులు పోలీసులకు ఫిర్యాదు చేసిన సంఘటన మండల పరిధిలోని రామతీర్థం గ్రామం లో శుక్ర వా ర ం చోటుచేసుకు ంది.గ్రామ స్థ లు,పో లీసులు, కుటుం బీకుల సమాచా రం మేరకు వివరా లు ఇలా ఉన్నా యి. రామతీర్థం గ్రామానికి చెందిన కుర్మ సాయిలు (58) వ్యవసా యం చేసన్తా జీవనం సాగిస్తున్నడు. కాగా గురువారం గ్రామంలో పలు విందుల లో పాల్గొని మండల కేంద్రమైన పాపన్న పేట కు ఓద్విచక్ర వాహనం పై వెళుతున్న క్రమంలో కామారెడ్డి జిల్లా నాగిరెడ్డి పేట మండల పరిధిలోని ఆత్మకూరు గ్రామానికి చెందిన ఓ ఆటో మండల కేంద్రమైన పాపన్న పేట నుండి స్వగ్రామానికి అతివేగంగా వెళుతున్న క్రమంలో ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం పై ఉన్న సాయిలు కు డి కొనడంతో కిందపడి గాయాలు కావడంతో ఆటో చాలకుడు క్షతగాత్రుణ్ణి చికిత్స నిమిత్తం పాపన్నపేట ప్రయివేటు ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించి ఇంటివద్ద వదిలి వెళ్ళగా రాత్రి నిద్రించిన మృతుడు శుక్రవారం ఉదయం నిద్ర లేవకపోవడంతో కుటుంబీకులు వెళ్ళి పరిశీలించగా అప్పటికే మృతి చెందినట్లు గమనించి వెంటనే గ్రామస్తుల సహకారంతో పాపన్న పేట పోలీసులకు సమాచారం అందివ్వడంతో పాపన్న పేట పోలీసులు హుటాహుటీన సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించి పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించి మృతుడి భార్య నాగమణి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కాగా మృతుడికి భార్య నాగమణి ముగ్గురు కుమారులు ఉన్నారు.



# వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ చంపేసిన శాఖలకు కూటమి ప్రభుత్వం జీవం పోసింది.

**పూర్వవైభవం దిశగా వ్యవసాయ,ఇరిగేషన్ శాఖలు**

**అన్నం పెట్టే రైతులంటే లెక్కలేనివిధంగా వ్యవహరించిన జగన్ రెడ్డి ప్రభుత్వం.**

**రైతులకు ఏ కష్టమొచ్చినా ప్రత్యేక శ్రద్ధతో స్పందించే నాయకుడు మన సీఎం చంద్రబాబు నాయుడు.**







సూళ్లూరుపేట డివిజన్ ఇన్చార్జి అమరావతి ఇది నిజం ప్రతినిధి: అసెంబ్లీలో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వ్యవసాయ అనుబంధ రంగాలకు బడ్జెట్లో రూ.53 వేల కోట్లు ప్రతిపాదించడం సంతోషంకీలకమైన వ్యవసాయ, ఇరిగేషన్ శాఖలను గత వైసీపీ ప్రభుత్వం మూసేసింది 2017-19 మధ్య నేను కూడా వ్యవసాయ శాఖ మంత్రిగా పనిచేశాను గత ముఖ్యమంత్రికి రైతులంటే నిర్లక్ష్యం, లెక్కలేని తనం అన్నదాతలకు ప్రయోజనం కలిగించే అన్ని పథకాలకు స్వస్తి పలికేశారుకడప ప్రాంతంలో మైక్రో ఇరిగేషన్ చాలా ముఖ్యమైనది.అక్కడి రైతులు తక్కువ నీటితో ఉద్యాన పంటలు పండిస్తారుగత తెలుగుదేశం ప్రభుత్వంలోనూ రైతుల ప్రయోజనాల నేపథ్యంలో మైక్రో ఇరిగేషన్ కు అత్యంత ప్రాధాన్యం ఇచ్చాం 2018-19లో మైక్రో ఇరిగేషన్ అమలులో రాష్ట్రం జాతీయ స్థాయిలో మొదటి స్థానంలో నిలిచింది 2019లో అధికారం చేపట్టిన వైసీపీ ప్రభుత్వంలో మైక్రో ఇరిగేషన్ పూర్తిగా మూలనపెట్టేశారు సాక్షాత్తు పులివెందుల రైతులే అప్పటి వ్యవసాయ శాఖ మంత్రి కన్నబాబును కలిసి ప్రశ్నించారు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో రాజకీయాలకు అతీతంగా 90 శాతం సబ్సిడీతో మైక్రో ఇరిగేషన్ అమలు చేసినట్లే, వైసీపీ ఎందుకు ఇవ్వదని నిలదీశారు అప్పటి ముఖ్యమంత్రి జగన్ రెడ్డి వద్దకు కన్నబాబు వెళ్లి రైతుల ఆవేదనను వివరిస్తే నవరత్నాలు సంగతి మాత్రం చూద్దాం మిగిలినవి మీకు అనవసరమని మంత్రి ముఖం మీదే చెప్పి వెనక్కి పంపేసిన పరిస్థితి ఆ ప్రభుత్వంలో జరిగింది.జగన్ రెడ్డి కడప జిల్లా పర్యటనకు వెళ్లిన సందర్భంలో ఉద్యాన రైతులందరూ నిలదీస్తే చివరి రెండేళ్లలో మొక్కుబడిగా అమలు చేశారు,డెల్టా ప్రాంతమైన నెల్లూరు జిల్లాలో మైక్రో ఇరిగేషన్ అవసరం చాలా తక్కువ ఉంటుంది. అయినా 20149-19 మధ్య మైక్రో ఇరిగేషన్ కు రూ.91 కోట్లు ఖర్చు పెట్టాం వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఐదేళ్ల పాలనలో అతికష్టంగా రూ.40 కోట్లు ఖర్చుపెట్టారు..కూటమి ప్రభుత్వం వచ్చిన 18 నెలల్లోనే రూ.40 కోట్లు మైక్రో ఇరిగేషన్ కు ఖర్చు పెట్టింది నెల్లూరులోనే కూటమి ప్రభుత్వం అంత ఖర్చు పెడితే రాయలసీమ ప్రాంతంలో ఇక ఏ స్థాయిలో ఖర్చు పెట్టివుంటారో అర్థం చేసుకోవచ్చు వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ హయాంలో వ్యవసాయ శాఖ మూతపడిందనే విషయంలో ఎలాంటి అనుమానమే లేదు కేంద్ర ప్రభుత్వ నిధులతో దేశమంతా అమలయ్యే పథకాలను కూడా మన రాష్ట్రంలో ఆపేశారు వ్యవసాయ యాంత్రీకరణ, మైక్రో ఇరిగేషన్ కు కేంద్రం 60 శాతం నిధులిస్తుంది.కేవలం 30 శాతం రాష్ట్రం భరిస్తే చాలు ఆ పథకాలను కూడా మూతేశారు ఎస్సీ, ఎస్టీ రైతులకు 100 శాతం ఉచితంగా మైక్రో ఇరిగేషన్ అమలు చేయగా, మిగిలిన రైతులు 10 శాతం మాత్రం భరించేలా చంద్రబాబు నాయుడు ప్రోత్సహించారు 2019-24 మధ్య యాంత్రీకరణ పథకంలో భాగంగా నెల్లూరు జిల్లాలో రైతులకు ఒక్క డ్రోన్ అందజేయలేదు కూటమి ప్రభుత్వం వచ్చాక రూ.3.72 కోట్లు వెచ్చించి 38 డ్రోన్లు రైతులకు అందించడం జరిగింది.వీటిపై రైతులకు రూ.2.96 కోట్ల సబ్సిడీ లభించింది 2019-24 మధ్య రైతులకు విడిగా ఏ ఒక్క పరికరం అందజేయకపోగా, కూటమి ప్రభుత్వం వచ్చాక రూ.6.80 కోట్ల విలువైన 1454 యూనిట్లు అందించాం.రైతులకు రూ.2.85 కోట్ల సబ్సిడీ లభించిందిరైతులకు కల్టివేటర్లు, రొటావేటర్లు, స్ప్రేయర్లు, గ్రాస్ కట్టర్లు తదితర పరికరాలు అందుతున్నాయి వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఐదేళ్ల పాలనలో ఏ ఒక్క రైతుకీ సాయిల్ హెల్త్ కార్డులు జారీ చేయలేదు..మన ప్రభుత్వం వచ్చాక 31,231 శాంపిల్స్ తేసి రూ.38 లక్షల విలువైన 17950 కిలోల జింక్ రైతులకు ఉచితంగా ఇచ్చాం,2017లో నేను వ్యవసాయ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటికి భూసార పరీక్షలు నిర్వహించి 50 శాతం సబ్సిడీతో రైతులకు సూక్ష్మపోషకాలు అందించేవారు పంట దిగుబడి పెరిగి రైతులకు ఆదాయం రావాలంటే జింక్, బోరాన్, జిప్సం ఉచితంగా ఇవ్వాలని ఓ సమీక్షలో నేను సీఎం చంద్రబాబు నాయుడు కోరిన వెంటనే అంగీకరించారు రైతులు తమ భూముల్లో పరీక్షలు చేయించుకుని సూక్ష్మపోషకాలను ఉచితంగా తీసుకెళ్లేవారు 2019-24 మధ్య ఆ ప్రక్రి య నిలిచిపోగా, తిరిగి కూటమి ప్రభుత్వంలో మొదలైందినందమూరి తారక రామారావు మొదటి సారి సీఎం అయిన వెంటనే మీటర్ రీడింగ్ ప్రాతిపదికన కాకుండా హార్స్ పవర్ కు ఏడాదికి రూ.50 చొప్పున వసూలు చేసే విధానం తెచ్చారు.. రోజుకు 18 గంటల పాటు వ్యవసాయానికి విద్యుత్ సరఫరా ఇచ్చేవారు రైతులకు వడ్డీ రాయితీ, సింగిల్ విండో వ్యవస్థ తదితర సౌకర్యాలను ఎన్టీఆర్ తీసుకురాగా చంద్రబాబు నాయుడు అన్నదాత సుఖీభవ పథకం అమలు చేస్తున్నారుకేంద్ర ప్రభుత్వం ఏడాదికి రూ.6 వేలు ఇస్తుంటే, రాష్ట్ర ప్రభుత్వం మరో రూ.14 వేలు కలిపి రూ.20 వేలు అందిస్తోందిగత ప్రభుత్వం రూ.7500 మాత్రమే ఇచ్చిందని ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నాను,పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయంపై దేశంలోని ఏ రాష్ట్రంలో లేనివిధంగా చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు రసాయనాలు వినియోగించకుండా ప్రకృతి సేద్యం చేస్తే రైతులకు ఆదాయం పెరగడంతో పాటు ప్రజల ఆరోగ్య బాగుంటుందని చంద్రబాబు నాయుడు ఆలోచన చేస్తున్నారునేను కడప జిల్లా ఇన్ చార్జి మంత్రిగా ఉన్న సమయంలో రాజంపేట, రాయచోటి రైతులు వచ్చి వర్షాభావంతో చీనీ తోటలు ఎండిపోతున్నాయని వివరించారు ఆ తోటల్లోకి వెళ్లి పరిశీలించగా ట్యాంకర్లతో నీటిని తోలుకుని చెట్లను కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు ఒక్కో ట్యాంకర్ నీటికి రూ.500 వెచ్చిస్తున్నామని, నాలుగైదు ట్యాంకర్లు వస్తే ఒక తడి ఇవ్వగలుగుతున్నామని, నెలకు నాలుగు తడులు ఇవ్వాలని వెల్లడించారు రైతుల కష్టాన్ని సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళితే తెల్లారే 80 శాతం ప్రభుత్వమే భరించేలా నిర్ణయం తీసుకున్నారు.అప్పట్లోనే నెల్లూరు జిల్లాలో బీపీటీ ధాన్యం విరుగుళ్లు రావడంతో ధర పడిపోయి రైతులు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న సందర్భంలో నూ సమస్య వివరించగానే సీఎం స్పందించారు క్వింటాలుకు రూ.210 ఇన్సెంటివ్ ఇచ్చేలా రాత్రికి రాత్రి ఉత్తర్వులు ఇవ్వడంతో ధర పెరిగి రైతులు లబ్ధి పొందారు రైతు సమస్యల్లో ఉన్నారని చెప్పగానే స్పందించి నిర్ణయాలు తీసుకునే నాయకుడిగా చంద్రబాబు నాయుడు నిలిచిపోతారు రాష్ట్రమంతా మొదటి పంట చేతికొచ్చిన సమయంలో మా ప్రాంతంలో రెండో పంట కోతలు జరుగుతుంటాయి మాది నెల్లూరు జిల్లాలో సీజన్ ప్రత్యేకంగా ఉంటుంది. మార్చి, ఏప్రిల్ నెలలో మొదటి పంట చేతికొస్తుంది ఏటా రెండో పంట ధాన్యం సేకరణ సమయంలో రైతులు ధర లేక ఇబ్బంది పడుతున్నారనే విషయాన్ని మంత్రి నాదెండ్ల మనోహర్ దృష్టికి తీసుకెళ్లగానే స్పందించారుఇకపై ఆ సమస్య లేకుండా ప్రతి సీజన్ లోనూ ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరిస్తామని హామీ ఇచ్చారు గత ఏడాది మొంథా తుఫాన్ ప్రభావంతో మా ప్రాంతంలో భారీ వర్షాలు కురిసి వరినాట్లు, నారుమడులు దెబ్బతిన్నాయి వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు దృష్టికి తీసుకెళ్లగానే ఒక్క గంటలో నే జిల్లా వ్యవసా య శాఖ అధికారికి మార్గదర్శకా లు జారీ చేశారు నష్టపోయిన రైతులకు 80 శాతం సబ్సిడీపై విత్తనాలు పంపిణీ చేసేలా చర్యలు చేపట్టా రు డెల్టా ప్రాంతంలో వరి పండిస్తున్న రైతులకు ఎకరాకు రూ.25 వేలు ను ంచి రూ.30 వేలు మిగలడం కష్టంగా మారిందిమెట్ట ప్రాంతంలో ఉద్యాన పంటలు సాగుచేసే రైతులు ఎకరాకు రూ.లక్ష నుంచి మూడు, నాలుగు లక్షల వరకు సంపాదించుకు నే పరిస్థితి ఉందిప్రకృతి వ్యవసాయంతో పాటు ఉద్యాన పంటల వైపు రైతులను ప్రోత్సహించేలా తీసుకోవాలని కోరుతున్నాను.

## పండ్లూరు గ్రామం రైల్వే పట్టాలపై తల వేరు చేసిన స్థితిలో మృతదేహం ను గ్రామస్తులు గుర్తింపు.

**నాయుడుపేటలో విషాదం గత రెండు రోజులుగా కనిపించకుండా పోయిన యువకుడు హుస్సేన్ శవమై లభ్యం.**

**ఈనెల 24న హుస్సేన్ కిడ్నాప్‌కు గురైనట్లు కుటుంబ సభ్యుల ఫిర్యాదు**

**హుస్సేన్ మృతిపై పలు అనుమానాలు కోసంహత్యగా భావిస్తున్న బాధితులు.**

**కేసు నమోదు చేసిన పోలీసులు కిడ్నాప్ కోణంలోనూ దర్యాప్తు ముమ్మరం చేసిన పోలీసు యంత్రాంగం**

**హత్య చేసినట్లు కుటుంబ సభ్యుల అనుమానం**



సూళ్లూరుపేట డివిజన్ ఇన్చార్జి నాయుడుపేట మండలం ఇది నిజం ప్రతినిధిఃతిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గం నాయుడుపేట పట్టణంలో గత రెండు రోజులుగా అదృశ్యమైన హుస్సేన్ అనే యువకుడు నేడు శవమై లభించడం తీవ్ర కలకలం రేపింది. ఈనెల 24వ తేదీన హుస్సేన్ కిడ్నాప్‌కు గురైనట్లు ఇప్పటికే కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో నేడు పండూరు రైల్వే పట్టాలపై ఒక మృతదేహం ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందింది.అనుమానాస్పద స్థితిలో మృతదేహం ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని హుస్సేన్‌దిగా గుర్తించారు. మృతదేహం తల వేరు చేసిన స్థితిలో ఉండటంతో ఇది హత్యా లేక ప్రమాదమా అనే కోణంలో పోలీసులు విచారణ జరుపుతున్నారు. అయితే, హుస్సేన్‌ను కొందరు వ్యక్తులు కిడ్నాప్ చేసి హత్య చేశారని, అనంతరం ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు పట్టాలపై పడేశారని మృతుడి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. గతంలో హుస్సేన్ ఎవరితోనైనా గొడవలు పడ్డారా? కిడ్నాప్ వెనుక ఎవరి హస్తం ఉందనే విషయాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. పోస్టుమార్టం నివేదిక వచ్చిన తర్వాతే ఇది హత్యా లేక ప్రమాదమా అనే విషయంపై స్పష్టత వస్తుందని అధికారులు తెలిపారు.

## తలశల రఘురాం తండ్రి తలశల చంద్రశేఖరరావు కి నివాళు లర్పించి. మాజీ ఎంపీ లగడపాటి

ఇది నిజం ప్రతినిధి ఎన్టీఆర్ జిల్లా. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శాసనమండలి సభ్యులు తలశల రఘురాం తండ్రి తలశల చంద్రశేఖర రావు కొద్దిరోజులు క్రితం మరణించారు.. విషయం తెలుసుకున్న మాజీ పార్లమెంట్ సభ్యుడు. లగడపాటి రాజగోపాల్. రఘురాం నివాసానికి వెళ్లి వారి తండ్రిగారి కి నివాళు లర్పిచ్చి . వారి.కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపీ లగడపాటి రాజగోపాల్.. ఆయనతోపాటు అనేకమంది పాల్గొన్నారు



## 44 వ వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాను: కౌన్సిలర్ గున గంటి హేమా సతీష్



ఇది నిజం ప్రతినిధి:సూర్యాపేట ప్రతినిధి ఫిబ్రవరి: 27 సూర్యాపేట జిల్లా కేంద్రం విద్యానగర్లో మంచినీటి ఎద్దడి దృశ్యా 44 వ వార్డు ప్రజలకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్న కౌన్సిలర్ గున గంటి హేమ సతీష్.లిప్రజల సమస్యలు పరిష్కరించడంలో తాను ఎల్లప్పుడూ ముందుంటానని 44 వ వార్డు కౌన్సిలర్ గున గంటి హేమా సతీష్, అన్నారు. గత రెండు రోజులుగా కొన్ని సాంకేతిక కారణాల కారణంగా పురపాలక సంఘం ద్వారా మంచినీటి సరఫరా ఆగిపోవడంతో వార్డు ప్రజల కోరిక మేరకు అవసరమైన వారికి ట్యాంకర్ల ద్వారా మంచినీటి సరఫరా చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా గున గంటి హేమ సతీష్ మాట్లాడుతూ.. తనను ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించిన 44వ వార్డు ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటానని, వార్డు ప్రజల అభివృద్ధే తన లక్ష్యమని అన్నారు. వారికి ఏ సమస్య వచ్చినా ముందుండి పరిష్కరించేందుకు సిద్ధంగా ఉంటానని ఈ సందర్భంగా తెలిపారు.

## ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం లబ్ధిదారులకు అవగాహన ..మెదక్ ఎంపీ రఘునందన్ రావు

ఇది నిజం ప్రతినిధి:మెదక్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 27:విశ్వకర్మల ద్వారా




దేశ ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందని మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎంపీ మాట్లాడుతూ. అంతరించిపోతున్న కళావృత్తులు, కళలను చేతివృత్తులను ప్రోత్సహించి విశ్వకర్మల ఆర్థిక అభివృద్ధికి చేదోడు అందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. విశ్వకర్మల పథకం ద్వారా లబ్ధి పొందుతున్న లబ్ధిదారులతో మాట్లాడారు. వారికి త్వరలోనే టూల్ కిట్స్ అందిస్తామన్నారు. విశ్వకర్మల ద్వారానే దేశ ఆర్థిక అభివృద్ధి సాధ్యమని తెలియజేశారు. అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ. విశ్వకర్మల ఆర్థిక అభివృద్ధి ఈ పథకం ద్వారా సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల అధికారి ప్రకాష్ రావు, ఎం ఎస్ ఎం ఈ అసిస్టెంట్ డైరెక్టర్ గుల్షన్ సింగ్, లీడ్ బ్యాంకు మేనేజర్ బాపూజీ, విశ్వకర్మ పథకం లబ్ధిదారులు, పాల్గొన్నారు

## అభివృద్ధి,సంక్షేమంలో మెదక్ జిల్లాను ముందంజలో ఉంచాలి



ఇది నిజం ప్రతినిధి:మెదక్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 27 మెదక్ జిల్లాను అభివృద్ధి సంక్షేమ పథకాల్లో ముందంజలో ఉండాలని మంత్రి మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తో తెలిపారు. హైదరాబాద్లోని మంత్రి నివాసంలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పూల మొక్క అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అప్పగించిన బాధ్యతను తప్పకుండా నెరవేర్చుతానని తెలిపారు. పేద ప్రజలకు సేవ చేస్తానన్నారు.

## మార్చి 13న పటాన్చెరులో.. ఎమ్మెల్యే జిఎంఆర్ ఆధ్వర్యంలో భారీ ఇఫ్తార్ విందు.

ఇది నిజం ప్రతినిధి: చీప్ బ్యూరో 27, ఫిబ్రవరి రంజాన్ పవిత్ర మాసం పురస్కరించుకుని వచ్చే నెల మార్చి 13వ తేదీ సాయంత్రం ఐదు గంటలకు పటాన్చెరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో నియోజకవర్గ స్థాయి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసినట్లు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని ముస్లిం మత పెద్దలు, ప్రజా ప్రతినిధులతో కలిసి ఇఫ్తార్ విందు ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఇఫ్తార్ విందు ఆహ్వాన పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ మతపెద్దల సూచనలకు అనుగుణంగా మార్చి 13వ తేదీన ఇఫ్తార్ విందు నిర్వహించేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ముస్లిం సోదర సోదరీమణులందరూ





భారీ సంఖ్యలో విందుకు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. గత 27వ సంవత్సరాలుగా రంజాన్ పురస్కరించుకొని ఇఫ్తార్ విందు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ముస్లింలకు తగు ప్రాధాన్యత అందించడంతోపాటు. సొంత నిధులతో మసీదులు, ఆశిర్ఖానాలు నిర్మించి వారి ఆర్థిక అభ్యున్నతికి పాటుపాడుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ముస్లిం మత పెద్దలు, సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి.

ఇది నిజం ప్రతినిధి:ఫిబ్రవరి 27. మెదక్ జిల్లా. పెద్ద శంకరంపేట్. ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి అని, పెద్ద శంకరంపేట మండలంలో విద్యాభివృద్ధికి మండల విద్యాధికారి డి వెంకటేశం చేసిన సేవలు చిరస్మరణీయంగా నిలిచి పోతాయని నారాయణ ఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం పెద్ద శంకరంపేటలో బాయ్ కాడి పద్మయ్య ఫంక్షన్ హాల్ లో మండల విద్యాధికారి, బాలికల ఉన్నత పా ఠశాల ప్రధానో పాధ్యాయులు డి వెంకటేశం ఉద్యోగ విరమణ అభినందన సభ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి డి వెంకటేశం దంపతులను పూలమాలలు శాలువాలతో సన్మానించిన అనంతరం మాట్లాడుతూ 38 సంవత్సరాలుగా విద్యాభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం అన్నారు. ఉపాధ్యాయులతో పాటు ప్రతి ఒక్కరితో వెంకటేశం సౌమ్యంగా అందర్నీ కలుపుకొని పోయే వ్యక్తిగా ఉంటారన్నారు. అల్లాదుర్గం సిఐ రేణుక రెడ్డి, పెద్ద శంకరంపేట ఎస్సై ప్రవీణ్ రెడ్డి పోలీస్ సిబ్బందితోపాటు, ఆయా ఉపాధ్యాయ సంఘాల రాష్ట్ర జిల్లా మండల నాయకులు ఉద్యోగ విరమణ పొందిన వెంకటేశం పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. వివిధ పార్టీల నాయకులు, ఆయా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల సిబ్బంది పలువురు ఆయనను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయా ఉపాధ్యాయ సంఘాల రాష్ట్ర, జిల్లా ,మండల నాయకులు. వివిధ పార్టీల మండల నాయకులు ,ఉపాధ్యాయ సిబ్బంది ఉపాధ్యాయులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## అభివృద్ధి చేస్తాను ...అందరూ సహకరించగలరు మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది.

ఇది నిజం ప్రతినిధి:సూర్యాపేట ప్రతినిధి ఫిబ్రవరి: 27 సూర్యాపేట మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధికి కట్టుబడి వున్నామని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. శుక్రవారం నాడు మున్సిపల్ చైర్మన్ గా మొరిశెట్టి నివేదిత లక్షాది పదవి భాధ్యతలు చేపట్టారు. సూర్యాపేట మున్సిపాలిటీ కార్యాలయం నందు జరిగిన కార్యక్రమంలో ఉదయం11:30 నిమిషాలకు మొరిశెట్టి నివేదిత లక్షాది మున్సిపల్ చైర్మన్ గా పదవి భాధ్యతలు చేపట్టారు. వేద పండితుల ఆశీర్వచనాలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫి వుల్లా, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, కౌన్సిలర్ లు పాల్గొన్నారు. సూర్యాపేట మున్సిపాలిటీ లో 15 వ ఆర్థిక సంఘం నిధులతో మున్సిపాలిటీలో మంచినీటి సరఫరా కు సంబంధించిన ఫైల్ పై చైర్ పర్సన్ తొలి సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు, రాజకీయ నాయకులు, వ్యాపారులు, మున్సిపాలిటీ అధికారులు, సిబ్బంది పాల్గొని చైర్ పర్సన్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది మాట్లాడుతూ రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో ప్రభుత్వం నుండి నిధులు తీసుకుని వచ్చి సూర్యాపేట మున్సిపాలిటీ ని అభివృద్ధి చేస్తామని చెప్పారు. దశల వారి గా మున్సిపాలిటీ ని అభివృద్ధి చేస్తామని, పారిశుద్యం, మంచినీటి సరఫరా కు ప్రాధాన్యత ఇస్తామని




చెప్పారు. 48 వార్డులలో వున్న సమస్యలు తెలుసుకుంటామని, కౌన్సిలర్ లతో చర్చించి నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. శివారు ప్రాంతాలలో మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని చెప్పారు. సూర్యాపేట ను సుందరమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దడం కోసం ప్రజలు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమీషనర్ హన్మమంతరెడ్డి, ఇ ఇ కిరణ్, , డి ఇ సత్యారావు, టిపివో సోమయ్య, ఆర్వో కళ్యాణి, సానిటరి ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ లు గౌసుద్దిన్, ఎస్ ఎ స్ ఆర్ ప్రసాద్, యాదగిరి, మెప్మా ఇంఛార్జ్ శ్వేత, సిబ్బంది పాల్గొన్నారు.

## వేసవిలో నీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు..ఇందిరమ్మ ఇళ్లు, ఎన్ఆర్ఈజీఎస్ పనులు వేగవంతం చేయాలి

ఇది నిజం ప్రతినిధి:చీప్ బ్యూరో 27, ఫిబ్రవరి వేసవి కాలంలో జిల్లాలో ఎక్కడా తాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్లు,టూ బిహెచ్కే గృహాలు, ఎన్ఆర్ఈజీఎస్ పనులు, గ్రామీణ త్రాగునీటి సరఫరాపై శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ ఆయా శాఖల అధికారులు, ఎంపీడీవోలతో సమావేశం నిర్వహించి మండల వారీగా సమీక్షించారు. జిల్లాలో వేసవిలో నీటి సమస్యలు తలెత్తకుండా ప్రతి గ్రామంలో ముందస్తు అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఏ మండలంలోనూ ప్రజలు తాగునీటి కోసం ఇబ్బంది పడకూడదన్నారు. బోర్వెల్స్ ఫ్లషింగ్, మోటార్ల రిపేర్, పైపుల లీకేజీ రిపేర్లు తదితర పనులకు గ్రామపంచాయతీ నిధులు వినియోగించాలని సూచించారు. తాగునీటి నాణ్యతను క్రమం తప్పకుండా పరీక్షించాలని,ఏవేని సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. నీటి సమస్యలు పునరావృతమవుతున్న గ్రామాలను ఎంపీడీవోలు స్వయంగా సందర్శించి ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో సమన్వయం చేసుకుని శాశ్వత పరిష్కారం చూపాలని చెప్పారు. ఎన్ఆర్ఈజీఎస్ కింద మెటీరియల్ కంపోనెంట్కు అనుగుణంగా గ్రామపంచాయతీల్లో లేబర్ వినియోగం పెరగాలని, షెల్ఫ్ ఆఫ్ వర్క్స్ సక్రమంగా అమలు చేయాలని ఎంపీడీవోలకు సూచించారు. చేపట్టిన పనులను నిర్దేశిత గడువులో పూర్తి చేయాలన్నారు. మంజూరైన అంగన్వాడి భవనాలను పాఠశాల ప్రాంగణంలో ఉండేలా మార్కింగ్ చేసి గ్రౌండింగ్ చేయాలని తెలిపారు. స్కూల్ టాయిలెట్లు, అంగన్వాడి, గ్రామ పంచాయతీ భవనాలు, పాఠశాల కాంపౌండ్ వాల్స్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో అర్హులైన లబ్ధిదారులకు మంజూరులు అందేలా చర్యలు తీసుకోవాలని, పెండింగ్లో ఉన్న ఇళ్ల గ్రౌండింగ్, నిర్మాణ పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అవసరమైతే ఎస్హెచ్జీ గ్రూపుల ద్వారా రుణ సౌకర్యం కల్పించాలని, చెల్లింపుల సమస్యలు ఉంటే వివరాలు సమర్పించాలని సూచించారు. టూ బిహెచ్కే గృహాల కోసం ఇందిరమ్మ కమిటీల ద్వారా ఎల్-2 బెనిఫిషియరీల జాబితాను సేకరించి సమర్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో జానకి రెడ్డి,డీఆర్డీఓ జ్యోతి, హౌసింగ్ పీడీ చలపతిరావు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ రఘువీర్, ఎంపీడీవోలు,ఇంజనీరింగ్ అధికారులు,హౌసింగ్ ఏఈలు, ఎంపీఓలు,ఏపీవోలు తదితరులు పాల్గొన్నారు.





## నాలుగవ తరగతి ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తాం

ఇది నిజం ప్రతినిధి: మెదక్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 27: నాలుగో తరగతి ఉద్యోగుల అన్ని రకాల సమస్యలు పరిష్కరిస్తామని టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ అన్నారు. శుక్రవారం స్థానిక టీఎన్జీవో భవన్లో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు జలగం ప్రసాద్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సర్వసభ్య సమావేశంలో ప్రసంగించారు. అధికారుల వేధింపులు పదోన్నతులలో అక్రమాలు జరిగాయంటూ తమ దృష్టికి వచ్చిన సందర్భాన్ని ప్రస్తావిస్తూ త్వరలోనే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి అన్ని సమస్యలుపరిష్కరిస్తామని భరోసానిచ్చారు. క్లాస్ ఫోర్త్ భవనం ఉద్యోగుల ఇళ్ల స్థలాల కోసం కూడా తమ వంతు కృషి చేస్తామని అన్నారు. అనంతరం జిల్లా కార్యదర్శి మినీకే రాజ్ కుమార్ తో కలిసి నాలుగో తరగతి ఉద్యోగులు రూపొందించిన క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి రిజ్వాన్ అలీ, సహాధ్యక్షులు పోచయ్య, కార్యవర్గ సభ్యులు ప్రసన్న, స్వప్న, ఝాన్సీ, ప్రతాప్, హైమద్, శకుంతల, టీఎన్జీవో నాయకులు అనురాధ, ఇక్బాల్ పాషా, పజాలుద్దీన్, రఘునాథరావు, లీల, శివాజీ, కిరణ్, రాధా, విష్ణువర్ధన్ రెడ్డి, సతీష్, సంతోష్, శ్రీకాంత్ తదితర ఉద్యోగులు ఉన్నారు.




## ప్రతి కేసునునాణ్యమైన దర్యాప్తుతో పూర్తి చేయాలి

ఇది నిజం ప్రతినిధి:మెదక్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 27 శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు ఆధ్వర్యంలో నెలవారి నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అండర్ ఇన్వెస్టిగేషన్లో ఉన్న గ్రేవ్, నాన్-గ్రేవ్, ఎస్సీ/ఎస్టీ, ఎన్బీడబ్ల్యూస్, మిస్సింగ్ కేసుల వివరాలను ఎస్పీ సమీక్షించారు. ప్రతి కేసులో నాణ్యమైన, వేగవంతమైన దర్యాప్తు జరగాలని, బాధితులకు న్యాయం అందించడంలో ఎలాంటి ఆలస్యం జరగకూడదని స్పష్టం చేశారు. అత్యాచార, పోక్సో కేసుల్లో నిర్ణీత గడువుల్లో దర్యాప్తు పూర్తి చేసి దోషులను కోర్టు ముందు నిలపాలని ఆదేశించారు. జిల్లాలో లాంగ్ పెండింగ్ కేసుల ఛేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ సిద్ధం చేసి అమలు చేయాలని, ఎఫ్ఎస్ఎల్ రిపోర్టులు పెండింగ్లో ఉన్న కేసులను తక్షణమే పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. మిస్సింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి పురోగతి సాధించాలని, సీసీ కెమెరాల వ్యవస్థను బలోపేతం చేయాలని అన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో విసిబుల్ పోలీసింగ్ అమలు చేస్తూ ప్రతిరోజూ రెండు గంటల పాటు వాహన తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. విధుల్లో అలసత్వం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరిస్తూ, పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితుల సమస్యలను ఓపికతో విని స్పందించాలని సూచించారు. క్యూఆర్టీలు జిల్లా వ్యాప్తంగా సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నాయని, ఇందుకు ఐజీ ప్రశంసలు వ్యక్తం చేశారని గుర్తు చేశారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బందిని ప్రశంస పత్రాలతో ఎస్పీ అభినందించారు.









# కల్యాణ వైభోగం


## అమిత్ షాకు ఆత్మీయ ఆహ్వానం




విజయ్ దేవరకొండ, రష్మిక మందన్నాల వివాహం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయపూర్ లోని ఓ ప్రముఖ ప్యాలెస్ వేదికగా ఏడడుగులు నడిచారీ జంట. రెండు సంప్రదాయాల ప్రకారం, విజయ్ దేవరకొండ, రష్మిక వివాహం జరిగింది. గురువారం ఉదయం 10 గంటల సమయంలో రష్మిక మెడలో మూడు ముళ్లు వేశాడు విజయ్ దేవరకొండ. ఆ తర్వాత కొడగు సంప్రదాయ పద్ధతిలో అదే రోజు రాత్రికి మరోసారి పెళ్లి చేసుకున్నారీ జంట. పెళ్లి తంతు పూర్తయిన తర్వాత విజయ్ దేవరకొండ, రష్మిక లే స్వయంగా తమ పెళ్లికి సంబంధించిన ఫోటోలను తమ సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు.

### అమిత్ షాకు ఆహ్వానం

అయితే పెళ్లి చేసుకున్న వెంటనే విజయ్ దేవరకొండ, రష్మిక మందాన ఇద్దరూ కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షాను కలిశారు. సివిల్ డ్రెస్ లో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఇంటికి వెళ్లారు విజయ్, రష్మిక. తమ వెడ్డింగ్ కు రిసెప్షన్ వేడుకకు రావాలని అమిత్ షాను ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా గణపతి విగ్రహాన్ని అమిత్ షాకు కానుకగా అందించారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు నెట్టింట బాగా వైరలవుతున్నాయి.







### మార్చి 4 రిసెప్షన్

ఇదిలా ఉంటే విజయ్ దేవరకొండ, రష్మికల రిసెప్షన్ కార్యక్రమం హైదరాబాదులో నిర్వహించనున్నారు. మార్చి 4వ తేదీన ఓ లగ్జరీ హోటల్ లో గ్రాండ్‌గా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలుస్తోం ది. పలువురు సినీ రాజకీయ ప్రముఖులు ఈ వేడుకకు హాజరు కానున్నట్లు సమాచారం. మరోవైపు విజయ్ రష్మికల పెళ్లి ఫొటోలు ఇప్పుడు నెట్టింట తెగ ట్రెండ్ అవుతున్నాయి. వీటిని చూసిన పలువురు సినీ ప్రముఖులు, అభిమానులు, నెటిజన్లు నూతన దంపతులకు అభినందనలు, శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

# ప్రగ్యా అందాల హోరు

ప్రగ్యా అన్ స్టాపబుల్! ఈ బ్యూటీ సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన లేటెస్ట్ ఫొటోలు ఇప్పుడు ఇంటర్నెట్ ను షేక్ చేస్తున్నాయి. తాజా ఇన్ స్టా లింక్ లో తన బికినీ ట్రీట్ తో అభిమానులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. దీనికి సంబంధించిన వివరాల్లోకి వెళితే.. సుదూర తీరంలో బిలుగు జిలుగు సముద్రంలో ప్రగ్యా అందాల విందు హృదయాలను కొల్లగొడుతోంది. మాల్దీవుల తీరంలో నీలి రంగు సముద్రపు నీటిలో ప్రగ్యా జైస్వాల్ దిగిన ఫోటోలు అత్యంత వేగంగా వైరల్ అవుతున్నాయి. సాధారణంగా సెలబ్రిటీలు ఇలాంటి వెకేషన్లకు వెళ్ళినప్పుడు తమ వ్యక్తిగత సమయాన్ని ఆస్వాధించడానికి ఇష్టపడతారు. ఫోటోగ్రాఫర్లు లేదా తన తోటి టీమ్ మెంబర్ల సాయంతో ఇలాంటి సోలో ఫోటో షూట్స్ నిర్వహిస్తుంటారు . ప్రగ్యా కేవలం సినిమాలకే పరిమితం కాకుండా, గ్లోబల్ బ్రాండ్స్ అయిన కెల్విన్ క్లెయిన్ వంటి వాటికి ప్రమోటర్ గా వ్యవహరిస్తోంది. తన పర్ఫెక్ట్ ఫిజిక్‌తో ఆ బ్రాండ్‌లకు సరైన ఛాయిస్ అని నిరూపించుకుంటోంది.

# ఫ్యాషన్ వీక్‌లో శ్రీలీల సందడి



ఇండియన్ నటిగా గుర్తింపు తెచ్చుకున్న శ్రీ లీల తాజాగా ఇటలీలో జరిగిన అత్యంత ప్రతిష్టాత్మక మిలన్ ఫ్యాషన్ వీక్ లో తన అద్భుతమైన డ్రెస్ సెన్స్ తో అందరి హృదయాలను ఆకట్టుకుంది. మైసన్ మార్గీలా, ఎన్ 21 వంటి డిజైన్ హౌసులు అద్భుతంగా రూపొందించిన క్లాసిక్ దుస్తులతో కనిపించి సందడి చేసింది. ఒనిట్సుకా టైగర్ లో ముందు వరసలో నిలిచిన ఈమె మేరీ జేమ్స్ తో జతచేసిన ఎల్లో కలర్ ట్వీడ్ జాకెట్ ధరించి అందరిని ఆకట్టుకుంది. పైగా జీన్స్ షార్ట్ తో తన అందాలను ఫుల్ ఫిల్ చేసింది. మొత్తానికైతే మిలన్ ఫ్యాషన్ వీక్ లో సందడి చేసి అందరి దృష్టిని ఆకట్టుకోవడమే కాకుండా అంతర్జాతీయ వేదికలపై తన ఉనికిని చాటుకుంటూ ఊహించని ఇమేజ్ సొంతం చేసుకుంది శ్రీ లీల. ధమాకా సినిమాతో ఊహించని విజయాన్ని సొంతం చేసుకుంది.. తన అద్భుతమైన నటనతో స్పెషల్ సాంగులతో ఉర్రూతలూగించే శ్రీ లీల గత కొన్ని రోజులుగా సరైన సక్సెస్ కోసం ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం కార్తీక్ ఆర్యన్ సరసన తూ మేరీ జిందగీ హై అనే సినిమాలో హీరోయిన్ గా నటిస్తోంది.




# హీట్ పెంచుతున్న ఇస్మార్ట్ పోరి

సినిమా షూటింగ్ అంటే కేవలం నటన, యాక్షన్ మాత్రమే కాదు.. అప్పుడప్పుడు సెట్స్ మీద దొరికే చిన్నపాటి సరదాలు ఆ క్షణాలను ఎంతో స్పెషల్‌గా మారుస్తాయి. తాజాగా టాలెంటెడ్ బ్యూటీ నభా నటేష్ షూటింగ్ స్పాట్‌లో బొంగరం (టాప్) తిప్పుతూ కనిపించి అందరినీ ఆశ్చర్యపరిచింది. నిఖిల్ సిద్ధార్థ్ హీరోగా నటిస్తున్న పీరియడ్ డ్రామా 'స్వయంభు' షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది. ఈ సినిమా కోసం నభా నటేష్ గుర్రపు స్వారీ, కత్తి సాము వంటి యుద్ధ విద్యల్లో శిక్షణ తీసుకున్న సంగతి తెలిసిందే. అయితే, షూటింగ్ బ్రేక్ సమయంలో నభా తనలోని చైల్డ్ హుడ్ అల్లరిని బయటకు తీసింది. అక్కడ దొరికిన ఒక బొంగరాన్ని తీసుకుని, ఎంతో నేర్పుగా తాడు చుట్టి నేల మీద తిప్పిం ది. ఇది చూసిన యూనిట్ సభ్యులు కూడా షాక్ అయ్యారు. ఈ కాలంలో బొంగరం తిప్పడం తెలియని వారు ఎంతో మంది ఉన్నా, నభా మాత్రం ఆడటం వచ్చినట్టు బొంగరం తిప్పి అందరినీ ఫిదా చేసేసింది.

**ఈ సమ్మర్ నభాదే:** నభా నటేష్‌కు ఈ ఏడాది సమ్మర్ చాలా కీలకం కాబోతోంది. ఆమె చేతిలో ప్రస్తుతం రెండు భారీ పాన్ ఇండియా సినిమాలు ఉన్నాయి. ఒకటి నిఖిల్ సరసన నటిస్తున్న స్వయంభు కాగా, మరొకటి నాగబంధం. ఈ రెండు సినిమాలు కూడా భిన్నమైన కథాంశాలతో రూపొందుతున్నాయి. నాగబంధంలో ఆమె 'పార్వతి' అనే పవర్‌ఫుల్ రోల్‌లో కనిపిస్తుంటే, స్వయంభు లో 'సుందరవల్లి' అనే అందమైన యువరాణి పాత్రలో మెప్పించబోతోంది. ఒకవైపు యాక్షన్, మరోవైపు ఎమోషన్ కలగలిసిన ఈ పాత్రలతో నభా తన సెకండ్ ఇన్నింగ్స్‌లో బాక్సాఫీస్ వద్ద గట్టి ప్రభావం చూపేలా కనిపిస్తోంది.



# సౌత్‌పై కయాదు కన్ను

## పారడైజ్ హిట్ అయితే టాలీవుడ్‌లో పాగా

సౌత్ సినీ పరిశ్రమలో వేగంగా ఎదుగుతున్న యంగ్ హీరోయిన్లలో కయాదు లోహర్ కూడా ఒకరు. టాలీవుడ్‌లో కయాదు ఫ్యూచర్ ను డిసైడ్ చేసే సినిమాగా ది ప్యారడైజ్ రాబోతుంది. నేచురల్ స్టార్ గా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నాని నటిస్తున్న ఈ భారీ ప్రాజెక్ట్ ప్రస్తుతం షూటింగ్ దశలో ఉంది. ఈ సినిమా సక్సెస్ అందుకుంటే, కయాదు లోహర్ కు తెలుగులో అది గేమ్ ఛేంజర్ అవుతుందనే అంచనాలు వ్యక్తమవుతున్నాయి. కయాదు ఇప్పటికే టాలీవుడ్‌లో తన టాలెంట్ ను చూపించినప్పటికీ, ఒక స్ట్రాంగ్ కమర్షియల్ హిట్ మాత్రం ఆమెకు దక్కాల్సి ఉంది. ఇలాంటి టైమ్‌లో ది ప్యారడైజ్ ఆమెకు కీలక పరీక్షగా మారింది. నాని సినిమాలు సాధారణంగా కంటెంట్ ఆధారంగా ప్రేక్షకులను ఆకట్టుకుంటాయి. ఈ సినిమా కూడా అదే రీతిలో సక్సెస్ అయితే, కయా దుకు టాలీవుడ్‌లో మరిన్ని అవకాశాలు రావడం ఖాయం. మరీ ముఖ్యంగా యంగ్ హీరోల సరసన, మిడ్‌రేంజ్ బడ్జెట్ చిత్రాల్లో ఆమె పేరు పరిశీలనలోకి వచ్చే అవకాశం ఉంది. కయాదు కేవలం తెలుగు భాషకే పరిమితం కాలేదు. సౌత్ ఇండస్ట్రీల్లో ఆమె వరుస సినిమాలకు సైన్ చేస్తూ కెరీర్‌లో ముందుకు దూసుకెళ్తున్నారు. ఇప్పటికే ఆమె చేతిలో ఉన్న మలయాళ సినిమాలు పల్లి చట్టాంబి, ఐ యామ్ ది గేమ్, తారమ్ మంచి ఆసక్తిని రేకెత్తిస్తుండగా, తమిళంలో ఇదయమ్ మురళి, ఇమ్మోర్టల్ తో పాటూ శింబు49 సినిమాలో కూడా అవకాశం దక్కించుకోవడం ఆమె క్రేజ్ కు అద్దం పడుతుంది. భాషలకు అతీతంగా కయాదు అవకాశాలు అందుకోవడం ఆమె కెరీర్ ప్లానింగ్ విషయంలో ఎంత క్లారిటీగా ఉందనేది తెలియచేస్తోంది.

Printed, Published & Owned by Madala Venkata Seshagiri, Printed at M/S Bhanuprakash Power Printers, H.N. 4-9309, Osmansahebpet, Nellore - 524002
and Published from H.No. 20-11, Flat No 306, 3rd Floor, Nalanda Apartments, Tekkemitta, Nellore - 524003,
Editor, Mandala Venkata Seshagiri, RNI Regd. No : APTEL/2012/45871, Ph: 0861-2322688, Cell: 93980 90609, idinijamdaily@gmail.com